TGTEL/25/A0827
# ప్రజా దివాన్
తెలుగు దినపత్రిక
prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
సెల్ : 9440060406
నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 205 | శనివారం 18-07-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

# 2014కు ముందు ఇలా జరిగితే..

## రైల్వేలు కుప్పకూలేవి: మోదీ



- 2014కు ముందు ఇలాంటి సంక్షోభం వచ్చి ఉంటే రైల్వేలు కుప్పకూలేవని మోదీ వ్యాఖ్య.
- హరియాణాలోని జింద్‌లో తొలి హైడ్రోజన్ రైలును ప్రారంభించిన ప్రధాని.
- 21వ శతాబ్దపు రైల్వే హైడ్రోజన్ శక్తితో ముందుకు సాగుతోందని వ్యాఖ్య.
- దేశీయ సాంకేతికతతో హైడ్రోజన్ రైలును అభివృద్ధి చేశామని వెల్లడి.
- గల్ఫ్ ఉద్రిక్తతల మధ్య ఇంధన ప్రత్యామ్నాయాలపై భారత్ దృష్టి.
- చమురు దిగుమతులపై ఆధారాన్ని తగ్గించే దిశగా కీలక అడుగు.
- 2030 కామన్‌వెల్త్ గేమ్స్‌కు భారత్ సిద్ధమవుతోందని మోదీ.
- 2036 ఒలింపిక్స్ నిర్వహించాలనే లక్ష్యాన్ని ప్రధాని ప్రకటించారు.
- క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ.

పశ్చిమాసియా ఉద్రిక్తతలను ఉద్దేశించి ప్రధాని నరేంద్రమోదీ (గ్రావీ వీశీఐఉ) కీలక వ్యాఖ్యలు చేశారు. గల్ఫ్ సంక్షోభాన్ని తమ ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొందని వెల్లడించారు. 2014కు ముందు ఈ పరిస్థితి వచ్చి ఉంటే.. దేశ రైల్వే వ్యవస్థ కుప్పకూలి ఉండేదన్నారు. అప్పట్లో చాలా వరకు రైళ్లు డీజిల్‌తోనే నడిచేవని పేర్కొన్నారు. శుక్రవారం హరియాణాలోని జింద్ రైల్వే స్టేషన్‌లో దేశంలోనే తొలిసారిగా హైడ్రోజన్‌తో నడిచే రైలు ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.


"మనం రైల్వేల చరిత్రను పరిశీలిస్తే.. 19వ శతాబ్దంలో ఆవిరియంత్రం ఆధారంగా నడిచేవి. 20వ శతాబ్దంలో డీజిల్, విద్యుత్ శక్తి ఇంధనంగా ఉండగా.. 21వ శతాబ్దపు రైల్వే హైడ్రోజన్ శక్తితో నడుస్తోంది. ఈ రోజు ప్రారంభించిన రైలును దేశీయంగా తీర్చిదిద్దారు" అని మోదీ వెల్లడించారు. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల కారణంగా హర్మూజ్‌లో ఇంధన నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భగ్గుమంటున్నాయి. చమురు దిగుమతులపైనే ప్రధానంగా ఆధారపడిన భారత్‌లో ఆ ప్రభావం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో దేశంలో హైడ్రోజన్ రైలు ప్రారంభం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

భారత్‌లో ఒలింపిక్ క్రీడలు నిర్వహించేందుకు మోదీ ప్రభుత్వం సంసిద్ధమవుతుతోంది. 2036లోనే ఈ క్రీడలు నిర్వహించాలనుకుంటున్నట్లు ప్రధాని ఆకాంక్ష వ్యక్తం చేశారు. దానికి ముందు 2030లో కామన్‌వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు దేశం సిద్ధమవుతున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

- పేజి 2లో ▶

# అంతరిక్షంలోకి ప్రధాని మోదీ పోస్టుకార్డ్..

## ఏం రాశారంటే?



దేశంలోనే తొలిసారి ప్రైవేట్‌గా అభివృద్ధి చేసిన ఆర్బిటాల్ రాకెట్ విక్రమ్-1ప్రయోగానికి రంగం సిద్ధమైంది. 'మిషన్ ఆగమన్' పేరిట జులై 18న ఈ ప్రయోగం నిర్వహించనున్నట్లు స్కైరూట్ ఏరోస్పేస్ ప్రకటించింది. ఈ ప్రయోగంలో భాగంగా అంతరిక్షంలోకి ప్రధాని మోదీ రాసిన పోస్టుకార్డ్‌ను కూడా తీసుకువెళ్లనున్నారు. దీనిపై మోదీ స్వహస్తాలతో 'వందేమాతరం' అనే పదాన్ని రాశారు. ఆయన సందేశంతో పాటు స్కైరూట్ బృంద సభ్యులు, మాజీ ఇస్రో ఛైర్మన్‌లు, భారతీయ వ్యోమగాములు, పెట్టుబడిదారులు, శాస్త్రవేత్తలు రాసిన డజన్ల కొద్దీ పోస్ట్‌కార్డులు కూడా అంతరిక్షంలోకి పంపనున్నారు. అంతరిక్ష రంగంలో దేశ అభివృద్ధికి దోహదపడిన వ్యక్తులను గౌరవించడమే ఈ చర్యల వెనుక ఉద్దేశమని స్కైరూట్ తెలిపింది. పేజి 2లో ▶

# ఓటరు జాబితా నుంచి తొలగిస్తే..

## పౌరసత్వం కోల్పోయినట్లు కాదు!



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటరు జాబితాలో పేరు తొలగించినంత మాత్రాన పౌరసత్వం కోల్పోయినట్లు కాదని వ్యాఖ్యానించింది. అంతేకాదు.. ఈ జాబితా నుంచి తొలగించబడిన వ్యక్తులకు సంక్షేమ పథకాలను నిరాకరించవచ్చా? లేదా? అన్న విషయాన్ని పరిశీలిస్తామని తెలిపింది. పేజి 2లో ▶

# భూమి కొన్నంత మాత్రాన..

## పౌరుడిగా పరిగణించలేం: హైకోర్టు



భూమి కొన్నంత మాత్రాన.. ఈ దేశ పౌరుడిగా పరిగణించలేమని కలకత్తా హైకోర్టు తెలిపింది. చొరబాటు ఆరోపణలతో అరెస్టైన ఓ వ్యక్తి.. తాను బెంగాల్‌లో భూమి కొనుగోలు చేశానని, ఈ దేశ పౌరుడినేనంటూ పేర్కొన్నాడు. ఇందుకు సంబంధించిన పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. అతడి వాదనను తోసిపుచ్చింది. పేజి 2లో ▶

# నగదు రహిత చికిత్సలు..

## ఇకపై ఉద్యోగులు ధైర్యంగా ఉండొచ్చు: భట్టి విక్రమార్క



హైదరాబాద్: నగదు రహిత చికిత్స పథకాన్ని అందించాలని ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా అడుగుతున్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకం(ఈహెచ్ఎస్) పోర్టల్‌ను వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఉద్యోగ సంఘాల నేతలతో కలిసి భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. - పేజి 2లో ▶

# ధరణి లావాదేవీలపై విచారణకు 'సిట్'..

## తెలంగాణ క్యాబినెట్ నిర్ణయం





హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశం ముగిసింది. క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ధరణి లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని మంత్రివర్గం నిర్ణయించింది. వివిధ శాఖల అధికారులు, నిపుణులతో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గ్రామ పంచాయతీల సొంత ఆదాయం పంచాయతీ ఖాతాలోనే జమ చేయాలనే నిర్ణయానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

భేటీ ముగిసిన అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు. సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై క్యాబినెట్ ఆందోళన వ్యక్తం చేసిందని పొంగులేటి తెలిపారు.

2లో..

# దేవాదాయ శాఖలో అరుదైన ఘట్టం

## ఏకంగా 191 మందికి ఉద్యోగ నియామక పత్రాలు



- రవీంద్రభారతి వేదికగా మయంత్రి కొండా సురుఖ అందచేత
- దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామన్న మంత్రి
- వర్షాల కోసం ఆలయాల్లో వరుణయాగం నిర్వహణకు సంకల్పం

దేవాలయం అనేది భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, వైదిక విజ్ఞానానికి, ధర్మ పరిరక్షణకు కేంద్రంగా నిలిచే పవిత్ర క్షేత్రమని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. అలాంటి దేవాలయాల వైభవాన్ని పరిరక్షించే బాధ్యతను నిర్వర్తించే అర్చకులు, వేదపండితులు, పరిచారకులు, వాయిద్య కళాకారులు, దేవాలయ వంట సిబ్బంది సేవలు అత్యంత పవిత్రమైనవని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఎంతో అదృష్టం చేసుకుంటేగానీ దేవుని సేవలో తరించే భాగ్యం దక్కదని మంత్రి సురేఖ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో 191 మంది మతపరమైన ఉద్యోగుల నియామక ఉత్తర్వుల అందజేత కార్యక్రమంలో - పేజి 2లో ▶

# మంథనిలో న్యాక్ స్కిల్ డెవలెప్ మెంట్ సెంటర్...

- భవన నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరు
- సీఎం రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డికి మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు



పెద్దపల్లి జిల్లా మంథనిలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసీ) స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ కేంద్ర భవన నిర్మాణానికి రూ. 20 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

- పేజి 2లో ▶

# పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేయాలి



- వర్జీనీయా పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేసి రైతులకు మరింత గిట్టుబాటు ధర కల్పించాలి
- కంపెనీలతో చర్చించి ధరలు పెరిగేలా టోబాకో బోర్డు తగిన చర్యలు తీసుకోవాలి
- తక్కువ నాణ్యత గల పొగాకు సాగు చేసిన రైతులకు కూడా నష్టం లేకుండా చూడాలి
- 2026-27లో ఉత్పత్తిని సుమారు 81 మిలియన్ కిలోలకు పరిమితం చేసేలా అవగాహన
- పొగాకు కొనుగోళ్ల పురోగతిపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి అచ్చెన్నాయుడు

2లో

# సంపాదకీయం

## సీఎస్‌డీఎస్ భవిష్యత్తేమిటి?

ఉన్నత విద్యా సంస్థలకు వ్యతిరేకంగా కూడా బుల్డోజర్ న్యాయం అమలవుతోంది! న్యూఢిల్లీలోని 'అభివృద్ధి చెందుతున్న సమాజాల అధ్యయన కేంద్రం' (సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ డెవెలపింగ్ సొసైటీస్-- సీఎస్‌డీఎస్)కు ప్రభుత్వ ఆర్థిక సహాయంలో భారీ కోత విధించేందుకు ప్రభుత్వం పూనుకున్నట్టు ఈ నెల 10న వార్తలు వెలువడ్డాయి. సీఎస్‌డీఎస్ ఉనికిని రూపుమాపేందుకే ఆర్థిక సహాయం నిలిపివేతకు ప్రభుత్వం పూనుకున్నదనడంలో సందేహం లేదు.

బుల్డోజర్ న్యాయంలో వలే ఇక్కడ కూడా చట్ట నియమాలను తలకిందులు చేయడం జరిగింది. నేర న్యాయ నిర్ణయం (క్రిమినల్ జస్టిస్) ఒక నిర్దిష్ట క్రమంలో ఉంటుంది: ఒక నేరం సంభవిస్తుంది; దానికి రుజువులు లభిస్తాయి; అవి సంశయాత్మకంగా ఉంటాయి; సంశయాలు విచారణకు దారి తీస్తాయి; విచారణ నేర నిర్ధారణకు, శిక్షకు దోహదం చేస్తుంది. సీఎస్‌డీఎస్ విషయంలో ఈ ప్రక్రియ ముందుగానే గుర్తించిన అపరాధిపై బహిరంగంగా నేరారోపణతో ప్రారంభమయింది. న్యాయ సమర్థనకు అవసరమైన సాకులు సృష్టించారు. శిక్షను ఇంకా అమలుపరచకపోయినా ముందుగానే నిర్ణయమయింది. సామాజిక శాస్త్రాల అధ్యయనం, పరిశోధనలతో సంబంధమున్న సంస్థలు, వ్యక్తులు అందరికీ హెచ్చరికగా ఉండేలా ఆ శిక్ష విస్తృత ప్రభావశీలంగా ఉంటుంది.

భారతీయ వైజ్ఞానిక శాస్త్రాలకు ముంబైలోని టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్), బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ (ఐఐఎస్‌సీ) ఎలాంటివో భారతీయ సామాజిక శాస్త్రాలకు సీఎస్‌డీఎస్ అలాంటిది. దేశంలోను, విశాల ప్రపంచంలోను అగ్రశ్రేణి మేధావిగా సుప్రసిద్ధుడైన రజనీ కొఠారి 1963లో స్థాపించిన ఈ ఉన్నత విద్యాసంస్థలో స్వతంత్ర భారతదేశ మొదటి రెండు తరాల విఖ్యాత సామాజిక శాస్త్రవేత్తలు ఎందరో అధ్యాపకులుగా ఉన్నారు. ఆర్థికవేత్తలు, ప్రస్తుత అధ్యాపకులను మినహాయిస్తే ఆ ప్రముఖుల జాబితాలో అశీస్ నంది, డి.ఎల్ శేథ్, రామాశ్రయ్ రాయ్, గోపాల్ కృష్ణ, బషీరుద్దీన్ అహ్మద్, గిరి దేశింగ్‌కార్, సుధీర్ కాకర్, శివ్ విశ్వనాథన్, హర్ష్ సేథీ, సురేశ్ శర్మ, డి.ఆర్ నాగరాజ్, వి.బి సింగ్, రాజీవ్ భార్గవ, షయిల్ మాయారామ్, ఆదిత్య నిగమ్, అభయ్ దూబె తదితర మేధా దిగ్గజాలు ఉన్నారు. ఇంకా సుఖ్మోయ్ చక్రవర్తి, టి.ఎన్ మదన్, దీపక్ నయ్యర్, జేపీఎస్ ఓబరాయ్, మనోరంజన్ మొహంతి, పాట్రిషియా ఓబరాయ్, సుహాస్ పల్సీకర్ మొదలైన పండిత ప్రకాండులు కూడా సీఎస్‌డీఎస్ విస్తృత విద్యా కుటుంబంలోని వారే. రాజకీయాలు, సమాజం, సంస్కృతిపై మనదేశంలోను, ప్రపంచవ్యాప్తంగాను మేధా చర్చలలో సీఎస్‌డీఎస్ ఎందుకు ఒక ముఖ్య కేంద్రంగా ఉన్నదో ప్రస్తావిత అధ్యాపకుల జాబితా విశదం చేస్తుంది.

ప్రచ్ఛన్నయుద్ధ కాల సైద్ధాంతిక సమరంలో సీఎస్‌డీఎస్ ఒక మార్క్సిస్టేతర ఆలోచనా స్రవంతికి పేరుపొందింది. మార్క్సిస్టు భావజాలాన్ని అదెప్పుడూ వ్యతిరేకించలేదు. సామాజిక శాస్త్రాలను వలసవాద ఆలోచనలు, ప్రభావాల నుంచి విముక్తం చేసే అజెండా సీఎస్‌డీఎస్ మేధా ప్రస్థానంలో ఒక ముఖ్య భాగం. భారతీయ భాషలలో సామాజిక శాస్త్రాల అధ్యయనానికి పథ నిర్దేశం చేసింది కూడా సీఎస్‌డీఎస్ కావడం విశేషం. 1970 దశకంలో ఇందిర విధించిన ఎమర్జెన్సీని సీఎస్‌డీఎస్ తీవ్రంగా ప్రతిఘటించింది. అయితే 2014 నుంచి మారిన రాజకీయ పరిస్థితులలో ఈ సంస్థ ఉద్దేశపూర్వకంగానే తన రాజకీయ కార్యకలాపాలను తగ్గించుకున్నది.

సీఎస్‌డీఎస్‌ను బుల్డోజర్ దాడికి ఎందుకు ఎంపిక చేసుకున్నారో అర్థం చేసుకోవడం కష్టం. భారత ప్రజాస్వామ్య రాజకీయాలు, ఓటింగ్ ప్రవర్తనను అధ్యయనం చేసేందుకు 1997లో సీఎస్‌డీఎస్ ప్రారంభించిన లోక్‌నీతి కార్యక్రమమే ప్రధాన కారణమని నేను భావిస్తున్నాను. సర్వేల నిర్వహణలో ప్రామాణిక పద్ధతులకు, సమాచార నివేదనలో పారదర్శకతకు ఎటువంటి మినహాయింపులు లేకుండా నిబద్ధమై ఉన్న ఆ పరిశోధనా కార్యక్రమం గత మూడు దశాబ్దాలుగా దేశ పరిపాలనపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకునేందుకు విశ్వసనీయమైన ఆధారంగా ఉన్నది. పాలకుల వ్యక్తిగత అభిప్రాయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఆ పరిశోధనా పద్ధతులను మార్చడం ఎట్టి పరిస్థితులలోను జరగదు. నిరంకుశ ప్రభుత్వాలు ఇటువంటి పరిశోధనలను హర్షించవు. ప్రజల్లో అశాంతి పెచ్చరిల్లుతున్న పరిస్థితులలో ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నప్పుడు లోక్‌నీతి సర్వేలను పాలకులు సహిస్తారా? గతంలో సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్‌ను తీవ్ర ఆంక్షలకు గురి చేసినట్టుగానే ప్రపంచవ్యాప్తంగా సామాజిక శాస్త్ర జగత్తులో పేరు ప్రతిష్ఠలు ఉన్న సీఎస్‌డీఎస్‌ను కూడా పూర్తిగా కట్టడి చేస్తే విద్యావేత్తలు, మేధావులకు ఒక గట్టి సందేశాన్ని పంపవచ్చని పాలకులు భావించి ఉంటారు. సీపీఆర్, సీఎస్‌డీఎస్‌ను లక్ష్యంగా చేసుకున్నప్పుడు ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించేవారికి ఎటువంటి భద్రత ఉండబోదు అన్నదే ఆ సందేశం.

సీఎస్‌డీఎస్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. దానిపై చర్యకు ఒక కారణాన్ని కనుగొనాలి. హాస్యాస్పదమైన అల్ప కారణమొకటి లభించింది. మహారాష్ట్రలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల సంఖ్యలో హెచ్చు తగ్గులు అసాధారణంగా ఉన్నాయంటూ సంబంధిత గణాంకాలను ప్రొఫెసర్ సంజయ్ కుమార్ ఆగస్టు 17, 2025న సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఓటర్ల సంఖ్య పెరుగుదల, తగ్గుదలను గణించడంలో తప్పులు జరిగాయి. ఇది గ్రహించిన ప్రొఫెసర్ సంజయ్ 48 గంటలలోనే జరిగిన తప్పుకు క్షమాపణ చెప్పి, సోషల్ మీడియా నుంచి ఆ గణాంకాల పోస్ట్‌ను తొలగించారు వాటి గురించి ఆయన ఎటువంటి రాజకీయ వ్యాఖ్యలు, వ్యంగ్య విమర్శలు చేయలేదు. చాలా సౌమ్య రీతిలో ఆ సమాచారాన్ని వెల్లడించారు. అప్పటికే 'ఓట్ చోరీ'పై ప్రతిపక్షం చేస్తున్న ప్రచారాన్ని సమర్థించేదిగా ఆ సమాచారం లేదు. ఒక పరిశోధనా కార్యక్రమ సమాచారాన్ని సంస్థాగతంగా వెల్లడించడం కూడా కాదది. ఏది ఏమైనా ఆ గణాంకాలలో తప్పు దొర్లిన మాట వాస్తవం. అయితే అది ఏమంత ప్రాధాన్యమున్నది కాదు. తప్పును గ్రహించిన వెంటనే దాన్ని సరిదిద్దుకోవడం జరిగిందన్నది గమనార్హం. సీఎస్‌డీఎస్‌పై చర్యకు మరో కారణం కూడా అధికార వర్గాలకు లభించింది. ఇదీ ఏమంత ప్రాధాన్యమున్న సమస్య కానేకాదు. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియ అమలుపై నిర్వహించిన ఒక ఒపీనియన్ పోల్ ఫలితాలను సీఎస్‌డీఎస్ ఇటీవల వెల్లడించింది. ఎన్నికల సంఘం నిష్పాక్షికతపై ప్రజల విశ్వాసం గణనీయంగా తగ్గిందన్నది ఆ సర్వే ఫలితాల సారాంశం.

## ధరణి లావాదేవీలపై విచారణకు 'సిట్'..

మొదటిపేజీ తరువాయి

ఎల్‌నినో ప్రభావంతో 30 శాతానికి మించి వర్షాలు పడలేదన్నారు. "తాగు, సాగునీరు, విద్యుత్‌కు సమస్యలు రాకుండా చర్యలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈనెల 20న జిల్లాల్లో ఇన్‌ఛార్జ్ మంత్రుల నేతృత్వంలో సమావేశాలు జరుగుతాయి. ఆ నివేదికలు వచ్చిన తర్వాత సీఎం రేవంత్ సమీక్షిస్తారు. కేంద్ర ప్రభుత్వానికీ నివేదిక పంపి మద్దతు కోరతాం. రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేయాలి. దీనిపై రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి నేతృత్వంలో రైతులకు అవగాహన కల్పించాలని నిర్ణయించాం.

ధరణిపై సమగ్ర విచారణకు ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ధరణి పోర్టల్ టెండర్ ప్రక్రియ నుంచి భూభారతి ఏర్పాటు వరకు క్షుణ్ణంగా విచారణ జరుగుతుంది. ధరణితో వచ్చిన ఇబ్బందులపై మంత్రివర్గ సమావేశంలో చర్చించాం. టెండర్ ప్రక్రియ కోసం ప్రత్యేక చట్టం, విధివిధానాల సిఫార్సుకు నిపుణులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్‌ను కో-ఆప్షన్ సభ్యులుగా నియమించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును గత ప్రభుత్వం విస్మరించింది. ఆ ప్రాజెక్టులో మిగిలిన పనులకు డీపీఆర్ తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నాం" అని పొంగులేటి వివరించారు.

## రాష్ట్రాభివృద్ధిలో బ్యాంకులు భాగస్వామ్యం కావాలి




పల్నాడు జిల్లా నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక శాఖ, ప్రభుత్వ రంగ బ్యాంకులు సంయుక్తంగా నిర్వహించిన మెగా రుణమేళా కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ముఖ్యమంత్రి హాజరయ్యారు.

**మెగా రుణమేళా వివరాలు**

పల్నాడు జిల్లాలో 1,03,246 మంది లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలను అందజేశారు. ఇందులో భాగంగా 15 వేల మంది డ్వాక్రా మహిళలకు, 13,355 మంది పారిశ్రామికవేత్తలకు రుణాలు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలుగా మారడానికి పల్నాడు చిరునామా కావాలని, పల్నాడు పౌరుషానికి శక్తివంతమైన ఆయుధం ఇస్తున్నామని అన్నారు. క్రెడిట్ అవుట్ రీచ్ కార్యక్రమం నిర్వహిస్తున్న అందరికీ అభినందనలు తెలిపారు. రైతులు, విద్యార్థులు, డ్వాక్రా సంఘాల మహిళలు ఇలా అర్హులైన వారందరికీ రుణం అందించటమే లక్ష్యమని స్పష్టం చేశారు.

**కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారం**

మహిళా సాధికారతకు ఈ క్రెడిట్ అవుట్ రీచ్ ద్వారా ప్రయోజనాలు చేకూరుతాయని సీఎం వివరించారు. కేంద్ర సహకారంతో అమరావతి, పోలవరం, విశాఖ ఉక్కు ఆకాంక్షలు నెరవేరాయన్నారు. వీబీజీ రామ్ జీ కింద కేంద్రం నుంచి రూ.7,707 కోట్లు రాష్ట్రానికి వస్తుందని పేర్కొన్నారు. రాయలసీమను హార్టీ కల్చర్ హబ్ గా మార్చేందుకు కేంద్రం రూ.40 వేల కోట్లు ఆర్థిక సహకారం అందిస్తుందని, ప్రైవేటు పెట్టుబడులతో కలిపి ఈ ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మారుస్తామని తెలిపారు. మహిళలందరికీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.

**బ్యాంకింగ్ రంగ సంస్కరణలు**

దేశంలో 10 లక్షల డ్వాక్రా సంఘాలు రూ.29 వేల కోట్ల పొదుపుతో దేశంలోనే మేటిగా నిలిచాయని చంద్రబాబు కొనియాడారు. రుణాల రీ పేమెంట్ లో 99.5 శాతంతో డ్వాక్రా మహిళలు అగ్రస్థానంలో ఉన్నారన్నారు. వారందరినీ మహిళా వ్యాపారవేత్తలుగా మార్చేందుకు వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం చేపట్టామని చెప్పారు. బ్యాంకింగ్ లో నిర్మలా సీతారామన్ చాలా సంస్కరణలు తీసుకొచ్చారని, నష్టాల్లో ఉన్న చిన్న బ్యాంకులను విలీనం చేసి సమర్థ బ్యాంకింగ్ వ్యవస్థకు దోహదం చేశారని కొనియాడారు. డిజిటల్ బ్యాంకింగ్ విప్లవం, జన్ ధన్ యోజన, జీఎస్టీ శ్లాబ్ ల కుదింపుతో పారదర్శక విధానం తెచ్చారని తెలిపారు.

**ప్రతి గ్రామానికి బ్యాంకింగ్ సేవలు**

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి గ్రామంలోనూ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండాలన్నదే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమని తెలిపారు. తాను ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టే సమయానికి బ్యాంకులు ఎన్‌పీఏల సమస్యలతో ఇబ్బందుల్లో ఉండేవని, చిన్న వ్యాపారులు అప్పులు దొరక్క నష్టపోయేవారని గుర్తుచేశారు. చిన్న వ్యాపారుల ఆర్థిక కష్టాలను గుర్తించిన ప్రధాని మోదీ, ప్రభుత్వమే గ్యారెంటీ ఇచ్చి బ్యాంకుల ద్వారా వారికి సులభంగా రుణాలు అందేలా పథకాలు తెచ్చారని వివరించారు. నేడు బ్యాంకులు స్వయంగా వ్యాపారుల చెంతకే వచ్చి రుణాలు ఇస్తున్నాయని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

**ఆసుపత్రికి అంబులెన్స్ పంపిణీ**

ఈ మెగా రుణమేళాలో భాగంగా లబ్ధిదారులకు ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి రుణ మంజూరు పత్రాలను, చెక్కులను అందజేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.42.16 లక్షల విలువైన అంబులెన్స్‌ను పిడుగురాళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి అందించింది. అలాగే నాబార్డు సౌజన్యంతో డీసీసీబీకి రూ.25 లక్షల విలువైన 2 మొబైల్ డెమో వ్యాన్లు, పర్యాటక శాఖకు గ్రామీణ బ్యాంక్ తరపున రూ.14 లక్షల విలువైన 2 బ్యాటరీ వాహనాలను అందించగా, వీటిని సీఎం చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థినులకు రూ.17.80 లక్షల విలువైన 301 సైకిళ్లను, దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు.

**కార్యక్రమ విశేషాలు**

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ప్రజాప్రతినిధులు, బ్యాంక్ అధికారులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. సభకు ముందు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అక్కడ ఏర్పాటు చేసిన ప్రభుత్వ స్టాళ్లను సందర్శించి, నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని నాయకులు తెలిపారు.

## పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేయాలి

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, జూలై 17 :**

రాష్ట్రంలో వర్జీనియా పొగాకు కొనుగోళ్లను మరింత వేగవంతం చేసి రైతులకు గిట్టుబాటు ధర లభించేలా అన్ని చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టోబాకో బోర్డును కోరారు. పొగాకు కొనుగోళ్ల పురోగతిపై మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టొబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్, అధికారులతో కలిసి మంత్రి టెలికాన్ఫరెన్స్ సమీక్ష నిర్వహించారు. గత నాలుగు రోజులుగా పొగాకు కొనుగోళు గణనీయంగా ఊపందుకున్నాయని, ప్రస్తుతం రోజుకు సుమారు 8.5 లక్షల కిలోల పొగాకును కొనుగోలు చేస్తున్నారని మంత్రి తెలిపారు.

**రైతులకు మెరుగైన ధరలు**

ప్రస్తుతం గరిష్ఠంగా కిలోకు రూ.250 వరకు ధర లభిస్తోందని, రైతులకు మరింత మెరుగైన ధర వచ్చేలా కొనుగోలు సంస్థలతో సమన్వయం చేయాలని టొబాకో బోర్డును మంత్రి కోరారు. కొనుగోలు సంస్థలపై సమర్థవంతమైన ఒత్తిడి తీసుకువచ్చి రైతులకు ఇంకా అధిక ధర లభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కొనుగోళ్లు మరింత వేగవంతం కావడం వల్ల రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశాలు మెరుగవుతాయని పేర్కొన్నారు.

**నాణ్యత లేని పొగాకుకూ రక్షణ**

తక్కువ నాణ్యత గల పొగాకును సాగు చేసిన రైతులు నష్టపోకుండా వారికి గిట్టుబాటు ధర లభించేలా కొనుగోలు సంస్థలతో ప్రత్యేకంగా చర్చలు జరపాలని టొబాకో బోర్డు అధికారులను మంత్రి ఆదేశించారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తిని నియంత్రించడం ద్వారా మాత్రమే రైతులకు స్థిరమైన గిట్టుబాటు ధరలు లభించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.

**భవిష్యత్ ప్రణాళికలు**

భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని 2026-27 సీజన్‌లో పొగాకు ఉత్పత్తిని సుమారు 81 మిలియన్ కిలోలకు పరిమితం చేసే దిశగా వ్యవసాయ శాఖ, టొబాకో బోర్డు సమన్వయంతో రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ మంజీర్ జిలానీ సమూన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అంతరిక్షంలోకి ప్రధాని మోదీ పోస్టుకార్డ్..

మొదటిపేజీ తరువాయి

మిషన్ ఆగమన్ వెనుక ఎందరో శాస్త్రవేత్తల కృషి, సిబ్బంది శ్రమ ఉందని పేర్కొంది. అంతే కాకుండా ఈ మిషన్‌లో తీసుకెళ్లే పేలోడ్‌లలో మైక్రోఆర్టిస్ట్ కళాకారుడు అజయ్ కుమార్ 18 క్యారెట్ల బంగారంతో రూపొందించిన చిన్న రాకెట్ ఉంది. దానిపై సీవీరామన్, విక్రమ్ సారాభాయ్, అబ్దుల్ కలామ్ సూక్ష్మ రూపాలను చెక్కారు. అవి ఒక్కొక్కటి బియ్యం గింజ పరిమాణం కంటే చిన్నగా ఉన్నాయి. కాస్మోస్ డైమండ్స్ సంస్థ రూపొందించిన ఆర్ట్‌వర్క్ కాస్మిక్ బ్లూమ్ కూడా ఈ పేలోడ్‌లలో ఉంది.

ఈ ప్రయోగం విజయవంతమైతే భారత ప్రైవేట్ అంతరిక్ష రంగానికి కొత్త ఊపు లభించడంతో పాటు ప్రపంచ వాణిజ్య ఉపగ్రహ ప్రయోగ మార్కెట్‌లో దేశానికి మరింత గుర్తింపు రానుంది. తాజా ప్రయోగాన్ని శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్)లోని ఫస్ట్ లాంచ్ ప్యాడ్ (ఎఫ్ఎల్‌పీ) నుంచి నిర్వహించనున్నారు.

## ఓటరు జాబితా నుంచి తొలగిస్తే..

మొదటిపేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్‌లో 'సర్'పై వచ్చిన అభ్యంతరాలపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన సర్వోన్నత న్యాయస్థానం ఈ మేరకు ఎన్నికల సంఘం తో పాటు ఆ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

సర్ ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలో తమ పేరు కోల్పోయిన వారి అప్పీళ్లను ప్రత్యేక ట్రైబ్యునళ్లు పరిష్కరిస్తున్నాయి. ఈ క్రమంలో తిరస్కరణకు గురైన వ్యక్తులకు సంక్షేమ పథకాలు నిరాకరించకుండా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ప్రసేన్‌జిత్ బోస్ అనే వ్యక్తి సుప్రీం కోర్టు(రాబజూతీవఎవ జశీబటీ)లో పిటిషన్ దాఖలు చేశారు. ఓటరు జాబితాలో పేరు తొలగించిన వెంటనే.. ప్రజా పంపిణీ వ్యవస్థ (రాణూ)తో పాటు పలు సంక్షేమ పథకాల ప్రయోజనాలు సంబంధిత వ్యక్తికి అందకుండా బెంగాల్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆరోపించారు. దాదాపు 34లక్షల అప్పీళ్లు ట్రైబ్యునళ్ల ముందు పెండింగు దశలోనే ఉన్నాయని.. ఇప్పటివరకు కేవలం 38 వేల అప్పీళ్లకు మాత్రమే పరిష్కారం లభించిన విషయాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ పిటిషన్‌ను విచారించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం.. దీనిపై ఇప్పటికే (బిహార్ 'సర్' విషయంలో) క్లారిటీ ఇచ్చామని పేర్కొంది. ఎన్నికల సంఘానికి కేవలం ఓటరు జాబితా, పర్యవేక్షణ అధికారం మాత్రమే ఉందని, పౌరసత్వాన్ని నిర్ణయించలేదని మరోసారి స్పష్టం చేసింది. పౌరసత్వంపై అనుమానంతో ఎవరినైనా ఓటరును జాబితా నుంచి తొలగిస్తే.. వారి పౌరసత్వ హోదాను నిర్ధరించుకునేందుకు ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఈసీపైనే ఉంటుందని తెలిపింది. 'సర్' పర్యవసానాలపై దాఖలైన ఈ పిటిషన్‌ను జులై 25కు ముందే లిస్టు చేస్తామని పేర్కొంది.

## భూమి కొన్నంత మాత్రాన..

మొదటిపేజీ తరువాయి

ఆస్తులు కొనుగోలు చేసినంతమాత్రాన ఇక్కడి పౌరులు కాలేరని స్పష్టం చేసింది.చొరబాటు ఆరోపణలతో నసీర్ మొల్లా అనే వ్యక్తిని బెంగాల్ (ఔవర్ దీవఅస్త్రుశ్రీ) పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. ప్రస్తుతం నిర్బంధ కేంద్రంలో ఉన్నాడు. ఈ క్రమంలో నసీర్ భారత పౌరుడేనని పేర్కొంటూ అతడి తరఫున బంధువు కలకత్తా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వం మాత్రం అతడు విదేశీయుడని, ఈ విషయాన్ని ఆయనే స్వయంగా అంగీకరించినట్లు వాదించింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం.. భారత పౌరుడు అని నిరూపించుకునేందుకు సంబంధిత దస్త్రాలను అందించాలని సూచించింది.

అయినప్పటికీ.. భూమి కొనుగోలుకు సంబంధించి డాక్యుమెంట్లు మినహా ఇతర ఏ దస్త్రాలనూ నసీర్ కోర్టుకు సమర్పించలేకపోయాడు. దీంతో అవి పౌరసత్వాన్ని రుజువు చేసుకునే పత్రాలు కావని పేర్కొన్న న్యాయస్థానం .. చివరి అవకాశం ఇచ్చింది. జులై 20లోగా డాక్యుమెంట్లను అందించాలని స్పష్టం చేసింది.

## మంథనిలో న్యాక్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్...

మొదటిపేజీ తరువాయి

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నిర్మాణ రంగానికి అవసరమైన అత్యుత్తమ మానవ వనరుల్ని తీర్చిదిద్దడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుంది. నిర్మాణ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను యువత అందిపుచ్చుకునేలా అంతర్జాతీయ స్థాయి నైపుణ్య శిక్షణ ఇక్కడ లభించనుంది. స్వల్పకాలిక, దీర్ఘకాలిక కోర్సుల ద్వారా శిక్షణార్థులకు స్వయం ఉపాధితో పాటు ప్రముఖ దేశీయ, అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ఈ ప్రతిష్ఠాత్మక న్యాక్ సెంటర్ ను మంథనికి కేటాయించడంపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నిర్మాణ రంగంలో ఉత్తర తెలంగాణ యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణను అందించడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలను కల్పించేలా ఈ కేంద్రం వారధిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## దేవాదాయ శాఖలో అరుదైన ఘట్టం

మొదటిపేజీ తరువాయి

మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఉద్యోగాలు సాధించిన పలువురికి నియామక పత్రాలు అందజేశారు. వీరిలో రాష్ట్రవ్యాప్తంగా 47 ఆలయాలకు ఎంపికైన అర్చకులు, వేదపండితులు, పరిచారకులు, మృదంగం, డోలు, సన్నాయి, శృతి, తాళం తదితర విభాగాలకు చెందిన ఉద్యోగులున్నారు. 191 మంది ఉద్యోగుల నియామకం చేపట్టడం తెలంగాణ దేవాదాయ శాఖ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ చారిత్రాత్మక ఘట్టమని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావు, ధార్మిక సలహాదారు గోవింద హరి, స్టేట్ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ డైరక్టర్ విజయ రాఘవాచార్యులు, దేవాదాయశాఖ ఆర్‌జెసి రామకృష్ణారావు, డిసి కృష్ణప్రసాద్, ఎడిసి లు శ్రీనివాస్, జ్యోతి, ఎసి రామాల సునీత, తెలంగాణ దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జాక్ కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, డాక్టర్ ఆర్. శ్రీరామ ఘనాపాటి, కేంద్రమాజీ మంత్రి డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి,పలువురు దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి, భక్తులకు నాణ్యమైన సేవలు అందించడానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఆలయాల్లో ఖాళీగా ఉన్న మతపరమైన పోస్టులను భర్తీ చేయడం ద్వారా నిత్యకైంకర్యాలు, వేదపారాయణాలు, ఉత్సవాలు, ధార్మిక కార్యక్రమాలు మరింత క్రమబద్ధంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని స్పష్టం చేశారు. అర్చకుల దేవతారాధన, వేదపండితుల వేద పారాయణం, పరిచారకుల నిత్య కైంకర్య సేవలు, ఆధ్యాత్మికశోభను పెంపొందించే మృదంగ వాయిద్య కళాకారులు, దైవానికి నైవేద్యం, భక్తులకు ప్రసాదాన్ని

## నగదు రహిత చికిత్సలు..

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు సమన్వయంతో పనిచేశామని భట్టి విక్రమార్క అన్నారు. నగదు రహిత చికిత్సల విషయంలో ఇకపై ఉద్యోగులు ధైర్యంగా ఉండొచ్చని చెప్పారు. "రాష్ట్రంలో నూతన అధ్యాయం మొదలైంది. వైద్య ఖర్చులను భరించలేనిస్థితిలో ఉన్నామని ఉద్యోగులు అన్నారు. సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయటంలో ఉద్యోగులు ఎంతో కీలకం. వారంతా మన బిడ్డలే అని ప్రభుత్వం భావించింది. వారి ఆరోగ్యం విషయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నాం.

9.5లక్షల మంది ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపేలా నూతన ఈహెచ్ఎస్ తీసుకొచ్చాం. విద్య, వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10లక్షలకు పెంచింది. 1.06 కోట్ల మంది పేదలకు ఆరోగ్యశ్రీ కింద కార్పొరేట్ వైద్యం అందిస్తున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల బిల్లులను కూడా పెండింగ్‌లో పెట్టింది. ప్రజా ప్రభుత్వం రూ.2వేల కోట్ల బిల్లులను క్లియర్ చేసింది" అని భట్టి విక్రమార్క తెలిపారు.

ప్రజా దివాస్ TGTEL/25/A0827 తెలుగు దినపత్రిక

18-07-2026

# ఆది శ్రీనివాస్ సహకారంతో మారనున్న పట్టణ రూపురేఖలు: చైర్మన్ పుల్కం రాజు

- వేములవాడలో వైభవంగా మత్తడి పోచమ్మ, బద్ది పోచమ్మల బోనాలు
- భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాల సమర్పణ..
- మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వేడుకలు.. పాల్గొన్న నేతలు



వేములవాడ/ప్రజాదివాస్ జూలై 17

వేములవాడ పట్టణంలోని తూర్పువాడ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శ్రీ మత్తడి పోచమ్మ శ్రీ బద్ది పోచమ్మ అమ్మవార్ల బోనాల పండుగను శుక్రవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆషాఢ మాస సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ సాగిన ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ ఉత్సవాలకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, పలువురు కౌన్సిలర్లు ముఖ్య అతిథులుగా విచ్చేసి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రజాప్రతినిధులకు వేద ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు.

అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, విశిష్ట జీవన విధానానికి ఆషాఢ మాస బోనాల పండుగ ఒక ప్రతీక అని కొనియాడారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏటా ఈ ఉత్సవాలను అత్యంత భక్తిప్రపత్తులతో నిర్వహించడం అభినందనీయమన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలతో రైతాంగం సుభిక్షంగా ఉండాలని, పట్టణ ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రానున్న మరికొద్ది రోజుల్లో స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో పట్టణ రూపురేఖలు మారనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్నూరు కాపు సంఘం సభ్యులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్థిక సంఘం నిధులు దారి మళ్లిస్తే ఊరుకోం: కేంద్ర మంత్రి బండి సంజయ్

- సిరిసిల్లలో రూ.105 కోట్లతో కార్గిల్ చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన



రాజన్న సిరిసిల్ల జిల్లా/ప్రజాదివాస్ జూలై 17

గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం విడుదల చేస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులను విద్యుత్ బిల్లులు, సిబ్బంది జీతాలకు దారి మళ్లించడం దుర్మార్గమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. సిరిసిల్ల పట్టణంలోని కార్గిల్ చెరువు వద్ద శుక్రవారం అమృత్-2 పథకం కింద రూ.105.57 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న చెరువు పునరుద్ధరణ, సుందరీకరణ పనులకు జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్, ఎస్పీ మహేశ్ బి.గీతేలతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం కార్గిల్ యుద్ధ శకటాన్ని సందర్శించి అమర జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే సాధ్యమవుతోందని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలు, పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నయాపైసా ఇవ్వకపోగా, కేంద్రం ఇస్తున్న నిధులను నిబంధనలకు విరుద్ధంగా మళ్లిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన తీరు మార్చుకోకపోతే కేంద్ర నిధులు నేరుగా గ్రామ పంచాయతీల ఖాతాల్లోనే జమ చేసేలా కేంద్రానికి లేఖ రాస్తామని హెచ్చరించారు. అమృత్ పనుల్లో జాప్యాన్ని సహించేది లేదని, కాంట్రాక్టర్లు సిండికేట్‌గా మారి పనుల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపీ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వేములవాడ ప్రభుత్వ పాఠశాలలో కూచిపూడి నృత్య వర్క్‌షాప్

- విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్న ప్రదర్శన




వేములవాడ/ప్రజాదివాస్ జూలై 17

వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు కూచిపూడి నృత్యంపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి రాజశ్రీ హెల్ల హాజరై విద్యార్థులను అలరించేలా అద్భుత ప్రదర్శన ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు కూచిపూడి నృత్యంలో ప్రాథమికాంశాలపై శిక్షణ ఇచ్చారు. రాజశ్రీ హెల్ల తన నృత్య ప్రదర్శన ద్వారా నవరసాలు, ముఖ హావభావాలను పండించి వీక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ముఖ్యంగా ఆమె తాంబూలంపై నిలబడి చేసిన ప్రత్యేక నృత్య ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం మాట్లాడుతూ... విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, మన సాంస్కృతిక కార్యక్రమాలపైన కూడా ఆసక్తిని పెంపొందించుకుని ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం కూచిపూడి కళాకారిణి రాజశ్రీ హెల్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం, ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లేశం, రవీందర్, సలాం, కోటేశ్వర్, శ్రీలత, స్వరూప, రమాదేవి, చంద్రమౌళి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

- ఇంటి నిర్మాణాలకు భూమి పూజ చేసిన గ్రామ సర్పంచ్ యాదమ్మ






ముస్తాబాద్ 17 జూలై, ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో గూడు లేని నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చుటలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కొరకు అర్హులైన లబ్ధిదారులకు 'ఇందిరమ్మ ఇండ్ల' ప్రొసీడింగ్ పత్రాలను గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ - శ్రీనివాస్ పాలకవర్గ సభ్యులతో కలిసి మంజూరు పత్రాలు పంపిణీ చేసి అనంతరం ?లబ్ధిదారుల ఇండ్ల స్థలాల్లో నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ?ఈ సందర్భంగా సర్పంచ్ యాదమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ, సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు ఇండ్ల నిర్మాణానికి అనుమతి పత్రాలు పొందిన లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి విడతలవారీగా రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోనే జమ చేయనుందని లబ్ధిదారుల ఎంపిక క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేశామని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని త్వరగా గృహ నిర్మాణ పనుల ప్రారంభించుకోవాలని లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గృహనిర్మాణ శాఖ మంత్రికి జిల్లా మండల గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. లబ్ధిదారులు మొదటి విడతలో ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న ఐదుగురు లబ్ధిదారుల వివరాలు:

తూఫ్రాన్ కృష్ణమాచారి కేసుగాని హంస దొడ్ల జమున. జంగ సుమలత నామాపురం సౌజన్య ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ దేవరాజ్, పోతుగల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అనమేని రాజు, ఎన్ఆర్ఐ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు తలారి నరసయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మెరుగు కిరణ్, చంద్రమౌళి, మామిండ్ల ఆంజనేయులు, జంగరాజు, మాధవరావు, విద్యాధర్, బాలకృష్ణలతో పాటు లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# దేవాదాయ శాఖలో నియామకాలు.. 191 మందికి నియామక పత్రాల అందజేత

వేములవాడ రాజన్న ఆలయానికి 21 పోస్టులు..
14 ఏళ్ల తర్వాత పోస్టుల భర్తీ



హైదరాబాద్ /ప్రజాదివాస్ జూలై 17

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ చరిత్రలో తొలిసారిగా రాష్ట్రవ్యాప్తంగా 191 పోస్టులను భర్తీ చేస్తూ రవీంద్రభారతిలో అభ్యర్థులకు నియామక ఉత్తర్వులను అందజేశారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి కొండా సురేఖ, ఉన్నతాధికారుల ప్రత్యేక చొరవతో దాదాపు 14 సంవత్సరాల తర్వాత ఈ భారీ నియామక ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. ఈ 191 పోస్టుల్లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అత్యధికంగా 21 పోస్టులను కేటాయించారు. ఇందులో పరిచారకులు, అర్చకులు, వంట సహాయకులు, సాంప్రదాయ వాద్య కళాకారుల పోస్టులు ఉన్నాయి. ఆలయాల్లో సిబ్బంది కొరతను అధిగమించడం, సంప్రదాయాలను రక్షించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ నియామకాలపై అభ్యర్థులు హర్షం వ్యక్తం చేయగా, వేములవాడ ఈవో రమాదేవి అభ్యర్థులకు ప్రత్యేక వసతులు కల్పించి అభినందనలు తెలిపారు.

# బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- ఆషాఢ బోనాల సందర్భంగా మత్తడి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్


వేములవాడ/ప్రజాదివాస్ జూలై 17



బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా వేములవాడ పట్టణంలోని శ్రీ చెన్నకేశవ మత్తడి పోచమ్మ అమ్మవారిని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల స్వాగతం పలికి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ అమ్మవారి కటాక్షంతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులకు మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ ఉత్సవాలు సమాజంలో ఐక్యతను, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు.

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని ఆర్.ఐ స్టోర్స్ విభాగాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ .

రాజన్న సిరిసిల్ల జిల్లా/ప్రజాదివాస్ జూలై 17



శుక్రవారం రోజున జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని ఆర్మ్డ్ రిజర్వ్ స్టోర్స్ విభాగాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్స్ రికార్డుల నిర్వహణ విధానాలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం ఆర్.ఐ స్టోర్స్ లో పోలీసు శాఖకు సంబంధించిన సామగ్రి నిల్వలు, వాటి సంరక్షణ, పోలీస్ స్టేషన్లకు పంపిణీ విధానాలను పరిశీలించారు. స్టోర్స్‌లోని వస్తువుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ రికార్డులను నిర్వహించాలని, అవసరమైన సామగ్రి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టోర్స్ కార్యాలయ పరిసరాలలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని , రికార్డులను క్రమపద్ధతిలో నిర్వహించాలని, స్టోర్స్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చూడాలని ఆదేశించారు. ఎస్పీ వెంట ఆర్.ఐ లు మధుకర్, సురేష్, రమేష్, ఎస్.ఐ లు రాజు, స్టార్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా దివాస్ తెలుగు దినపత్రిక
18-07-2026

# రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతీ ఒక్కరు భాగస్వామ్యం కావాలి.

- "స్వీయ రక్షణ కోసం... కుటుంబ క్షేమం కోసం... ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి."
- నాంపెల్లి నుండి అనుపురం ప్రధాన రహదారిపై చెట్లకు రేడియం స్టికర్స్ ఏర్పాటు.
- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

వేములవాడ/ప్రజాదివాస్ జూలై 17
రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అప్రమత్తతతో పాటు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పిలుపునిచ్చారు.అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా వేములవాడ పట్టణ పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు, వాహనదారులకు, ప్రజాప్రతినిధులకు నాంపెల్లి వద్ద గల వెంకటేశ్వర కళ్యాణ మండపంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లాలో జనవరి నుండి ప్రతి నెల అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.రోడ్డు ప్రమాదాలకు 80% ప్రధాన కారణాలు మద్యం సేవించి వాహనాలు నడపడం,ఓవర్ స్పీడ్స్,హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం,రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, మైనర్ డ్రైవింగ్ అని అన్నారు.ఈ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.ఇటీవలి కాలంలో జరిగిన ప్రమాదాలు ముఖ్యంగా నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్‌బెల్ట్ ఉపయోగించకపోవడం వల్ల జరిగాయన్నారు.హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం పోలీసుల కోసం కాదని, స్వీయ రక్షణతో పాటు కుటుంబ సభ్యుల భద్రత కోసం తప్పనిసరిగా పాటించాల్సిన బాధ్యత ప్రతి వాహనాదారునిపై ఉందన్నారు.ప్రధాన రహదారుల వెంబడి ఉన్న చెట్లకు రేడియం స్టికర్స్ ఏర్పాటు చేయడం,తరచు ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో రబ్బర్ స్ట్రిప్స్, ఇసుక డ్రంబులు బారి కెడ్స్, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసులకు సహకరించాలని సూచించారు.ప్రమాదంలో



గాయపడిన వారిని గోల్డెన్ అవర్ (మొదటి గంట)లో ఆసుపత్రికి చేర్చిన వారికి ప్రభుత్వం రూ.25,000 ప్రోత్సాహక నగదు అందజేస్తోందన్నారు. అనంతరం ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసి నాంపెల్లి నుండి అనుపురం గ్రామం వరకు ప్రధాన రహదారి వెంబడి ఉన్న చెట్లకు రాత్రి సమయంలో వాహనదారులకు ములములుపులు స్పష్టంగా కనిపించేలా రేడియం స్టికర్లను ఏర్పాటు చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసులు, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, రవీందర్, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## ర్యాగింగ్ నిర్మూలనపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అవగాహన కార్యక్రమం

విద్యార్థులు స్నేహభావంతో మెలగాలి.. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: టి. పరశరాములు



ఎల్లారెడ్డిపేట మండలం/ ప్రజాదివాస్ జూలై 17
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ర్యాగింగ్ నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ టి. పరశరాములు పాల్గొని విద్యార్థులకు ర్యాగింగ్ దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ర్యాగింగ్ చేయడం చట్టపరంగా శిక్షార్హమైన నేరమని, ఇటువంటి ఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యార్థులు పరస్పరం గౌరవం, స్నేహభావంతో మెలగాలని సూచించిన ఆయన, కొత్తగా చేరిన విద్యార్థులు ఎలాంటి భయాందోళనలు లేకుండా విద్యను అభ్యసించే వాతావరణాన్ని ప్రతి విద్యాసంస్థ కల్పించాలని పేర్కొన్నారు.అదేవిధంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ, మత్తు పదార్థ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల జిల్లాలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కాన్వాయ్‌లో స్వల్ప అపశృతి

- ఒకదానికొకటి ఢీకొన్న నాయకుల కార్లు..
- సురక్షితంగా బయటపడ్డ నేతలు.. యథావిధిగా సాగిన బండి సంజయ్ పర్యటన

వేములవాడ/ప్రజాదివాస్ జూలై 17
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యటనలో స్వల్ప అపశృతి చోటుచేసుకుంది. జిల్లాలోని ఎల్లారెడ్డిపేట



మండలం హరిదాస్‌నగర్ నుండి గంభీరావుపేటకు ఆయన కాన్వాయ్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. కాన్వాయ్‌లో ప్రయాణిస్తున్న నాయకుల కార్లు ఒకదానికొకటి వెనుక నుంచి బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వాహనాల ముందు, వెనుక భాగాలు స్వల్పంగా ధ్వంసమయ్యాయి. అయితే, అదృష్టవశాత్తు కార్లలో ఉన్న నాయకులకు, సిబ్బందికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బండి సంజయ్ కాన్వాయ్‌ను కాసేపు ఆపి పరిస్థితిని సమీక్షించారు. అందరూ సురక్షితంగా ఉన్నారని నిర్ధారించుకున్న అనంతరం, ఆయన యథావిధిగా తన ప్రయాణాన్ని కొనసాగించారు.

## వాహనదారులకు 'మూడో'కన్ను'

కారులో వెళ్తుంటాం. హఠాత్తుగా మరో వాహనం అడ్డంగా వచ్చి మన కారును ఢీకొడుతుంది. ఏ తప్పూ చేయలేదని ఆ వాహనం డ్రైవర్ బుకాయిస్తాడు. దానికి సాక్ష్యం ఎవరు? సరిగ్గా ఇలాంటి వాటిని చూసేందుకే 'డ్యాష్ బోర్డ్




కెమెరా' అందుబాటులో ఉంది. రోడ్డు ప్రమాదాలు, ఇన్సూరెన్స్ క్లెయిమ్ సమయంలో ఇది వాహనదారులకు రక్షణగా పనిచేస్తుంది. కారు విండ్‌షీల్డ్‌కు అమర్చే ఈ చిన్న కెమెరా ప్రయాణంలో జరిగే ప్రతి విషయాన్ని రికార్డ్ చేస్తూ వాహనదారులకు 'మూడో కన్ను'లా మారుతోంది. ప్రయాణాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా వెంబడించినా, భయభ్రాంతులకు గురిచేసినా, సురక్షితంగా వెళ్తున్నప్పటికీ... ఇతరుల తప్పిదాలతో ప్రమాదం జరిగినప్పుడు ఈ కెమెరాలు రికార్డు చేసే వీడియోలే సాక్ష్యాలుగా పని చేస్తున్నాయి.

## వేములవాడ ఏరియా ఆసుపత్రిలో అగ్నిప్రమాదాలపై అవగాహన సదస్సు

వేములవాడ / ప్రజాదివాస్ జూలై 17



వేములవాడ పట్టణంలోని ప్రధాన ఏరియా ఆసుపత్రిలో అగ్నిప్రమాదాలపై అవగాహన సదస్సును అగ్నిమాపక ఇంచార్జి అధికారి ఎష్ట్ర.సాయిలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా అగ్నిమాపక సిబ్బంది ఆసుపత్రులలో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు మొదటగా తీసుకునే చర్యలపై డెమో ద్వారా చూపిస్తూ అగ్నిప్రమాదాన్ని ఏవిధంగా ఆర్పివేయాలో ఆసుపత్రి సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రమాదాలు జరిగినప్పుడు భయపడకుండా వెంటనే 101 కి ఫోన్ చెయ్యాలి అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మెన్ ఎ.వెంకటేశం. దుర్గరాజ్. సాబీర్. శేఖర్.ఉపేందర్. భాస్కర్. షాదుల్లా మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్ బాధితులను పరామర్శించిన డీఎంహెచ్‌వో...

రాజన్న సిరిసిల్ల జిల్లా/ ప్రజాదివాస్ జూలై 17
సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఫుడ్ పాయిజన్ బాధితులను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ శుక్రవారం పరామర్శించారు. బాధితుల ఆరోగ్య



పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుని, అవసరమైన మందులు, ఐవీ ద్రవాలు, వైద్య సేవలు నిరంతరం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారాన్నే తీసుకోవాలని, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించాలని సూచించారు.

## పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన చిట్నేని వెంకటేశ్వరరావు

ముస్తాబాద్/ జూలై 17 ప్రజా దివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో 25 మంది నిరుపేదలకు వికలాంగులు వృద్ధుల గురించి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



కొమ్మటి రాజమల్లు గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు విద్యాసాగర్ రావు పేదల కష్టాల గురించి తెలపగా వెంకటేశ్వరరావు గురువులైన శ్రీ గంటెల వెంకటరమణ జన్మదిన సందర్భంగా చిప్పలపల్లి గ్రామంలోని ఇరవై ఐదు మంది నిరుపేదలకు తొలి ఏకాదశి పండుగ పురస్కరించుకొని 13 రకాల నిత్యవసర సరుకులు అందించడం జరిగింది గతంలో మా చిప్పలపల్లి గ్రామంలోని నిరుపేదలకు పుస్తే మట్టెలు ఆర్థిక సహాయం చీరలు దుప్పట్లు బియ్యం ఇవ్వడం జరిగింది మా చిప్పలపల్లి గ్రామం తరపున శ్రీ చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు విద్యాసాగర్ రావు కు మా గ్రామం లబ్ధిదారుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు వారు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను గురువు అయినా శ్రీ గంటల వెంకటరమణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కొమ్మటి శ్రీనివాస్ బొమ్మ సతీష్ బొమ్మ నాగరాజు కొమ్మటి అంజలి పొన్నాల లింగం పోసిగొండ నరసింహులు మద్దికుంట నరేష్ పాల్గొన్నారు

## పలు గ్రామాల బాధిత కుటుంబాలను పరామర్శించిన బండి సంజయ్ కుమార్

ముస్తాబాద్/ జూలై 17 ప్రజా దివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల గ్రామాలలో కేంద్ర హోం సహాయక శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపి కరీంనగర్ ఇటీవల మరణించిన పలు గ్రామాల బాధిత కుటుంబాలను



పరమర్శించారు 1)ఆవునూర్ గ్రామంలో గంగాడి లక్ష్మారెడ్డి తల్లి మరణించగా వారి కుటుంబాన్నీ2)కొండాపూర్ గ్రామంలో సుతారి దేవయ్య తండ్రి మరణించగా వారి కుటుంబాన్ని 3) గూడెం గ్రామంలో ఉప సర్పంచ్ దగ్గు నవీన్ వల్ల తండ్రి మరణించగా వారి కుటుంబాన్ని 4) గూడెం బిజెపి పార్టీ సీనియర్ కార్యకర్త చంద్రగిరి శంకర్ భార్య మరణించగా వారి కుటుంబాన్ని 5) గూడెం గ్రామం లో తాటి చెట్టు పై నుండి పడి చనిపోయిన ఈడుగురాల అంజయ్య కుటుంబాన్ని మొర్రాయిపల్లె గ్రామంలో గూడ బాల్ రెడ్డి ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పరమర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# చలో సరూర్‌నగర్ యువ సంగ్రామ సదస్సుకు భారీగా తరలిరండి

**– బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బండ రమేష్ పిలుపునిచ్చారు**

ప్రజాదివాస్
రేవంత్ సర్కార్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని కుట్రలు చేసినా యువత హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాటం ఆగదు. నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని, ఉద్యోగ అవకాశాల కల్పనలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ సంగ్రామ సదస్సు రేపు ఉదయం 10 గంటలకు సరూర్‌నగర్ స్టేడియంలో జరగనుంది. ఈ కార్యక్రమానికి గంభీరావుపేట మండల కేంద్రం నుండి యువకులు భారీ ఎత్తున పాల్గొనాలని పిలుపునిస్తున్నాను. పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.



# అన్నపూర్ణ ఫౌండేషన్ కి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన

**– గంటల వెంకటరమణ గురువు జన్మదిన సందర్భంగా**




ప్రజాదివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల గూడెం గ్రామంలో అమ్మ అన్నపూర్ణ ఫౌండేషన్ కి గంటల వెంకటరమణ గురువు జన్మదిన సందర్భంగా ఈరోజు నిత్యవసర సరుకులు మరియు కూరగాయలు మరియు బియ్యం ఇవ్వడం జరిగినది చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు మరియు వారు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో ఉండి ఒక భగవంతుని ఆశీస్సులు ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటూ ఈ రోజు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాటిపల్లి శంకర్ మరియు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రావు మరియు ఉప సర్పంచ్ భవిత నవీన్ మాజీ ఎంపిటిసి శ్రీనివాసరావు అన్నపూర్ణ ఫౌండేషన్ సభ్యులు కుర్ర సావిత్రి బొప్పు విజయ సరూప శంకరావ గొప్ప పద్మ గూడెం గ్రామ ప్రజల తరఫున కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను విద్యాసాగర్ రావు పాల్గొనడం జరిగింది

# రానున్న ఎన్నికల్లో శేరిలింగంపల్లి లో టీఆర్ఎస్ జెండా ఎగరడము ఖయాం

**– శేరిలింగంపల్లి ఇంచార్జ్ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్.**




ప్రజాదివాస్
రానున్న ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ ఇంచార్జ్ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం రోజు మియాపూర్ లోని శుభం బ్యాంకెట్ హాల్ లో ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ పార్టీ కి అన్ని విధాలుగా ఎంతో న్యాయం చేసినప్పటికీ తనకు మాత్రం తగిన గుర్తింపు లభించనందువల్లె తాను పార్టీ మారానని, కనీస గౌరవం కూడా లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కి చేదోడు వాదోడుగా ఉంటూ ఎంతో మందికి సాయం చేశానని, తన సేవలను గుర్తించలేదని, అందుకే ఇక ఆ పార్టీ మీద, నాయకుల మీద తనకు నమ్మకం లేదని తెలిపారు. గత పదేళ్లలో ఏనాడు స్థానిక నాయకులకు ఒక్క నామినేటెడ్ పోస్ట్ ఇవ్వకుండా అన్యాయం చేశారన్నారు. ఇక నుండి తెలంగాణ రక్షణ సేన ను క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం దిశగా అడుగులు వేస్తామని, అన్ని డివిజన్ కమిటీలు వేసి రానున్న జి హెచ్ ఎం సి ఎన్నికల్లో పోటీకి దిగుతామని పేర్కొన్నారు. ఇప్పుడే ఆరంభం ఇక ముందుంది అసలు కార్యాచరణ అన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ ఈసీ మెంబర్‌గా బొమ్మ శ్రీధర్ నియామకం.. వాసవి మిత్రమండలి ఘన సన్మానం

వేములవాడ/ ప్రజాదివాస్ జూలై 17
వేములవాడలో వాసవి మిత్రమండలి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఎగ్జిక్యూటివ్ ఈసీ మెంబర్‌గా నియమితులైన మిత్రమండలి సభ్యుడు పట్టణానికి చెందిన బొమ్మ శ్రీధర్‌ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన పుట్టినరోజు వేడుకలను కూడా నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మిత్రమండలి సభ్యులు మాట్లాడుతూ, బొమ్మ శ్రీధర్‌ను ఈసీ మెంబర్‌గా నియమించిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణకు,



ఇందుకు సహకరించిన జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బుస్స దశరథం, తాటికొండ పవన్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మిత్రమండలి సభ్యుడు కటకం నాగరాజు మాట్లాడుతూ, బొమ్మ శ్రీధర్ ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం, సమాజ సేవా కార్యక్రమాల కోసం తన వంతు కృషి చేస్తూ సంఘం అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు తాటికొండ పవన్ కుమార్, గజవాడ నాగరాజు, నగుబోతు రఘురామ్, చేపూరి సురేష్, కోటగిరి రాజేందర్, బిక్కు మల్ల రాజు, గంప పండరినాథ్, నూకల శ్రీనివాస్, గుండా అశోక్, రామిని శ్రీనివాస్, పాత గిరిధర్, పుల్లూరి శ్రీధర్, మేడిశెట్టి రాజు, తాటికొండ రాంబాబు, రంగం శ్రీనివాస్, సిద్ధంశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో కోవిడ్-19 పాజిటివ్ కేసులు


ప్రజాదివాస్ జూలై 17
ఆంధ్రప్రదేశ్‌లో కరోనా మహమ్మారి మళ్లీ కలకలం రేపుతోంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కొత్తగా కోవిడ్–19 పాజిటివ్ కేసులు నమోదవడంతో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. తక్షణమే అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. జూన్ 26 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో మొత్తం 13 కరోనా పాజిటివ్ కేసులు వెలుగు చూశాయి. కడప జిల్లా 8, గుంటూరులో 3, విశాఖ, కాకినాడ జిల్లాల్లో ఒక్కో కేసు గుర్తించారు. వేర్వేరు ప్రాంతాల్లో కేసులు నమోదైనా, ఒకేచోట గుంపుగా బయటపడలేదని వైద్యారోగ్యశాఖ వెల్లడించింది. కరోనా వచ్చిన వారంతా హోం ఐసోలేషన్ లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఈ కేసుల్లో నలుగురు మరణించినట్లు ఆరోగ్య శాఖ వర్గాలు ధ్రువీకరించాయి. వారంతా కరోనాతోపాటు.. పలు దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో చనిపోయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన బాధితుల్లో ముగ్గురు ప్రస్తుతం హోం ఐసోలేషన్‌లో ఉండగా, ఇతరులు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు.

**మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్‌లో కొవిడ్ కలకలం**

ఇటు మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్‌లో కొవిడ్ కలకలం రేగింది. నిన్న కరోనా లక్షణాలతో వచ్చిన ఒక వ్యక్తికి వైద్యులు చికిత్స అందించి హోం ఐసోలేషన్‌కు పంపించారు. ఎయిమ్స్‌లో ప్రత్యేక ఫీవర్ వార్డును ఏర్పాటు చేశారు. మరోవైపు జ్వరం కేసుల దృష్ట్యా జిజిహెచ్ వైద్యులు కూడా అప్రమత్తమయ్యారు. ఆసుపత్రి వర్గాలు ఇప్పటికే 250 =పూజ= కిట్లను సిద్ధం చేసి... అనుమానితులకు కోవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

**5 శాంపుల్స్‌ను పుణె ల్యాబ్‌కు పంపిన అధికారులు**

కరోనా కేసుల నేపథ్యంలో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. వైరస్ జన్యుక్రమ విశ్లేషణ



కోసం 5 నమూనాలను పుణెలోని జాతీయ వైరాలజీ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం పంపింది. కరోనా లక్షణాలు కనిపించిన వారికి వెంటనే పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారులను ఆదేశించింది. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, టెస్టింగ్ కిట్లు, ఆక్సిజన్ నిల్వలను సిద్ధంగా ఉంచుకోవాలని స్పష్టమైన సూచనలు ఇచ్చింది. ప్రస్తుతానికి కేసుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని అధికారులు సూచిస్తున్నారు. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నట్లు తెలిపారు.

# పొన్నాలపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి

**– కేంద్ర నిధులతోనే తెలంగాణ గ్రామాల అభివృద్ధి: కేంద్ర మంత్రి బండి సంజయ్**
**– రాష్ట్ర ప్రభుత్వం నయాపైసా ఇవ్వడం లేదు.. నిధుల ఖర్చుపై శ్వేతపత్రం విడుదల చేయాలి**

గంభీరావుపేట మండలం/ ప్రజాదివాస్ జూలై 17
సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పొన్నాలపల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 12 ఏళ్లలో తెలంగాణ గ్రామాల అభివృద్ధి కోసం




కేంద్ర ప్రభుత్వం రూ. లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ కింద రూ. 40 వేల కోట్లు, జల్ జీవన్ మిషన్ ద్వారా రూ. 10 వేల కోట్లు, గ్రామీణ రోడ్ల కోసం రూ. 11 వేల కోట్ల కేంద్ర నిధులను వెచ్చించినట్లు వివరించారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అంతా మోదీ ప్రభుత్వ నిధులతోనే సాధ్యమైందని, రాష్ట్ర ప్రభుత్వం నయాపైసా ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు. కేంద్రం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు డైవర్ట్ చేస్తోందని ఆరోపిస్తూ, గత రెండున్నరేళ్లలో గ్రామాల కోసం రాష్ట్రం ఖర్చు చేసిన నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా, ఈ నూతన భవనాన్ని కేంద్ర రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కింద రూ. 20 లక్షలు, రాష్ట్ర స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద రూ. 5 లక్షలతో నిర్మించారు.

# మామిడిపల్లి మూలవాగు నుంచి ఇసుకను తరలించవద్దు.. అడ్డుకున్న రైతులు, గ్రామస్థులు

**– నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు.. భూగర్భ జలాలు అంతరించిపోయే ప్రమాదం!**
**– రంగంలోకి దిగిన రెవెన్యూ, పోలీస్ అధికారులు**



కోనరావుపేట మండలం/ ప్రజాదివాస్ జూలై 17
కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. గ్రామంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ను శుక్రవారం స్థానిక రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అడ్డుకున్నారు. గ్రామానికి తాగునీరు అందించే ప్రధాన బావి సమీపంలో, అలాగే వ్యవసాయ పొలాల పరిసరాల్లో నిబంధనలకు విరుద్ధంగా భారీగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ.. అనుమతులు ఒకచోట తీసుకుని, దానికి విరుద్ధంగా మరోచోట తవ్వకాలు జరుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా ఇష్టారాజ్యంగా ఇసుకను తరలించడం వల్ల భూగర్భ జలాలు పూర్తిగా అట్టడుగుకు పడిపోయి, తాగునీటితో పాటు వ్యవసాయానికి తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ రీచ్ వద్ద బైఠాయించారు. రైతుల ఆందోళనతో సమాచారం అందుకున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గ్రామస్థులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు.

# ఆరు నెలలుగా జీతాలు లేవు... ఏమి తిని బతకాలి సారు?

- పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలి.
- బి ఎం ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ మరాఠీ కృష్ణమూర్తి
- గజ్వేల్ మార్కెట్ యార్డులో కార్మికుల ఆవేదన

ప్రజాదివాస్

గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో విధులు నిర్వహిస్తున్న సుమారు 20 మంది కార్మికులకు గత ఆరు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాల పోషణ, పిల్లల చదువులు, నిత్యావసర ఖర్చులు కూడా భరించలేని పరిస్థితి నెలకొందని వారు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న బీఎంఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మరాఠీ కృష్ణమూర్తి కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఉషా కు వినతిపత్రం అందజేసి, పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల



చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీఎంఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మరాటి కృష్ణమూర్తి మాట్లాడుతూ, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో పనిచేస్తున్న కార్మికులకు ఆరు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. కార్మికులు కుటుంబాలను పోషించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యను అధికారులు అత్యవసరంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాల చట్టం ప్రకారం నెలకు రూ.16 వేల వేతనం చెల్లించడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. లేనిపక్షంలో బీఎంఎస్ ఆధ్వర్యంలో కార్మికుల తరఫున ఉద్యమించి వారి హక్కులను సాధించుకుంటామని స్పష్టం చేశారు.

పని చేయించుకుని నెలల తరబడి జీతాలు నిలిపివేయడం కార్మికుల హక్కులను కాలరాయడమేనని పేర్కొన్న ఆయన, పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలని, లేదంటే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్మికులకు కనీస వేతనాలు ప్రకారం 16 వేల రూపాయలు ఇవ్వాలని అలాగే పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కూరగాయల మార్కెట్ సంఘం అధ్యక్షురాలు లక్ష్మి మాట్లాడుతూ, తమ సమస్యను గుర్తించి బీఎంఎస్ అండగా నిలవడం పట్ల బి ఎం ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ మరాఠీ కృష్ణమూర్తికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. యాదయ్య, లక్ష్మి, ఎస్. రాజమల్లు, సుగుణ, భాగ్య, పోచయ్య, కనుకయ్య, పోచమ్మ, లక్ష్మి, మంజుల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హిందూ స్మశాన వాటికలో ఇతర మతస్తులకు కేటాయింపులా?

- ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్

ప్రజాదివాస్

గత 100 సంవత్సరాలుగా హిందువుల కోసం కేటాయించిన హిందూ స్మశాన వాటికను స్థానిక నాయకుల స్వలాభాల కోసం ఇతర మతస్తుల స్మశాన వాటికలకు అవకాశం కల్పించడం హిందువులను కించపరచడమే అవుతుంది. శుక్రవారం చిన్న చర్లపల్లి హిందూ స్మశాన వాటికను ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ సందర్శించి గత వందల సంవత్సరాలకు పైగా ఇక్కడ హిందువుల స్మశాన వాటిక మాత్రమే ఉండేదని, అలాంటిది ఇప్పుడు కొందరు స్వార్ధ రాజకీయాలకు హిందూ స్మశాన వాటికలో ముస్లిమ్స్ కి, క్రిస్టియన్స్ లకు స్థలాన్ని



కేటాయించడానికి ఆయన తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా ఈ స్థలం గత 100 సంవత్సరాలకు పైగా హిందువులు స్మశాన వాటిక కొరకు వాడుతున్నారు. ఈ స్మశాన వాటిక కేవలం హిందువులకే ఉంచాలని మిగతా వారికి వేరే ఎక్కడైనా స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై తాను త్వరలోనే జిల్లా కలెక్టర్ ని, ఆర్డీవో ని, కలుస్తానని ఎట్టి పరిస్థితిలో



కూడా ఇది కేవలం హిందువులకు మాత్రమే ఉపయోగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న చెర్లపల్లి చుట్టుపక్కల కాలనీల నుండి వివిధ కుల సంఘాల అధ్యక్షులు, స్థానిక ప్రజలు, కాలనీ అధ్యక్షులు కాలనీల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొండాపూర్ డివిజన్లో బిఎల్ఏ లతో సమీక్ష సమావేశం నిర్వహించిన...ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ప్రజాదివాస్

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శేరి లింగంపల్లి నియోజక వర్గం గచ్చిబౌలి ,కొండాపూర్ డివిజన్లో బిఆర్ఎస్ నాయకులు మరియు బిఎల్ఏ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం పై ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత మనపై ఉందని. ఎప్పటికప్పుడు బి.ఎల్.ఎ, బి.ఎల్.ఓ లకు అందుబాటులో ఉండి ఏదైనా సమస్య ఉంటే వాటిని సరి చేయాలని. అలాగే ఓటర్ల ఎవరైనా అందుబాటులో లేనప్పుడు వారి సమాచారం సేకరించి తిరిగి మళ్లీ బి.ఎల్.ఎ.,బి.ఎల్.ఓ లకు వారి సమాచారం అందించి వారి ఓటును పరిరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందని సూచించారు. అలాగే ఎస్. ఐ .ఆర్ గడువు వచ్చేనెల 3 వ తేదీ వరకు పొడిగించిన సందర్భంగా ఎవరిది మిస్ కాకుండా చూడాలని






అన్నారు. ఓటు ప్రతి ఒక్కరి పౌరుహక్కని, ఓటును కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.. ఆఫీసర్లు ఇంటికి వచ్చినప్పుడు ఏమైనా సందేహాలు ఉంటే అక్కడికక్కడే తెలుసుకుని వారు ఇచ్చిన దరఖాస్తు నింపి ఇవ్వాలని ఇవన్నీ కూడా దగ్గరుండి చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన సూచించడం జరిగింది. రాబోయే ఎన్నికల్లో గెలవాలంటే ప్రజల ఓటు హక్కును కూడా కాపాడాల్సిన ఆవశ్యకత కూడా ఉందని. ఈరోజు సామాన్య కార్యకర్త రేపు కార్పొరేటర్, ఎమ్మెల్యే అయ్యే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ కూడా నిబద్ధతతో పని చేస్తే భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు బి.ఎల్.ఎలు పాల్గొన్నారు.

# గంగారంలో రోడ్డు విస్తరణ పనులు

- రోడ్డు విస్తరణలో ప్రజలకు నష్టం ఉండదు. బాధితులతో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ చర్చ.

ప్రజాదివాస్

గంగారం గ్రామంలో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో ఇళ్లు కోల్పోతున్న బాధితులకు ఎలాంటి నష్టం జరగకుండా నిర్ణయం తీసుకుంటామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ హామీ ఇచ్చారు. శుక్రవారం ఉదయం గంగారం గ్రామంలోని శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయం, శ్రీ పోచమ్మతల్లి అమ్మవారి దేవాలయం సమీపంలో రోడ్డు విస్తరణ అంశంపై బాధిత కుటుంబాలు, గ్రామ పెద్దలు, స్థానికులతో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రోడ్డు విస్తరణ కారణంగా ఎదురయ్యే ఇబ్బందులను బాధితులు వారి దృష్టికి తీసుకెళ్లగా, ప్రతి అంశాన్ని ఓర్పుగా విని చర్చించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ, జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులతో



పాటు ప్రజల హక్కులు, ప్రయోజనాలు కూడా సమానంగా పరిరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. రోడ్డు విస్తరణలో బాధితులకు ఎలాంటి అన్యాయం జరగకుండా, అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకునేలా అధికారులతో చర్చించి తగిన చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొంతి శేఖర్ ముదిరాజ్, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, బాధిత కుటుంబాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాతా-శిశు ఆరోగ్య (ఎంసిహెచ్) సేవలను మరింత మెరుగుపరచాలి

- డా. కె. ఆనంద్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి

ప్రజాదివాస్



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధి మల్కాజిగిరి నియోజకవర్గం లోని సఫిల్‌గూడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యుపి హెచ్ సి)ను శుక్రవారం డా. కె. ఆనంద్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఆకస్మికంగా సందర్శించి, అక్కడ అందిస్తున్న వైద్య సేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా డా. ఆనంద్ (ఓపీ) రిజిస్టర్, ప్రయోగశాల (ల్యాబ్) రిజిస్టర్‌లను పరిశీలించి నమోదులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం ఫార్మసీని తనిఖీ చేసి, మందుల నిల్వలు, బఫర్ స్టాక్ పరిస్థితిని పరిశీలించారు. ముఖ్యంగా గడువు సమీపిస్తున్న (నియర్ ఎక్స్పైరీ) మందులను గుర్తించి, వాటి వినియోగం, నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. మాతా-శిశు ఆరోగ్య (ఎంసిహెచ్) సేవలను మరింత మెరుగుపరచాలని, గర్భిణీల నమోదు, ప్రసవానంతర సేవలు, శిశు టీకాల కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అదేవిధంగా క్షయవ్యాధి (టి బి) కేసులను గుర్తించడం, చికిత్సలో ఉన్న రోగులను నిరంతరం అనుసరించడం, వారికి అందజేయాల్సిన డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డిబిటి) ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షయవ్యాధి నిర్మూలన లక్ష్య సాధనకు క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ నిర్వహించాలని తెలిపారు. ఈ తనిఖీలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఓ లతో కలిసి భోజనం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బిఎల్ఆర్



ప్రజాదివాస్

హెచ్ఎంటి నగర్ డివిజన్, నాచారం డివిజన్లో ఎస్ఐఆర్ ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పొందేందుకు వీలుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి గారి నమస్తే హెచ్ఎంటి నగర్, నాచారం లోని పలు ప్రాంతాలలో సర్ (ఎస్ఐఆర్) ఎన్యుమరేషన్ ఫామ్ నింపేందుకు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయించటం జరిగింది. హెల్ప్ డెస్క్ ల పనితీరును శుక్రవారం పర్యవేక్షించారు. బి ఎల్ ఓ లను అడిగి ఎంత ప్రెసెంట్ ఫామ్ లు ఇచ్చారు. ఎంతమంది తిరిగి సబ్మిట్ చేశారని అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బిఎల్వోలతోపాటు కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్, మేకల ముత్యం రెడ్డి, విటల్ యాదవ్, మారయ్య, కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ కాలువ జలాలతో సాగునీరు అందించి రైతాంగాన్ని ఆదుకుంటాం : ఎమ్మెల్యే జారే



ప్రజాదివాస్

అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నపురెడ్డిపల్లి మండలంలోని రాజపురం, గుంపెన గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ నుండి వచ్చే గోదావరి జలాలను యర్రగుంట పెద్ద చెరువుకు విడుదల చేసే కార్యక్రమాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. కాలువల ద్వారా ఉరకలేస్తూ వస్తున్న సాగునీటి పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, నీటి ప్రవాహ స్థితిని అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాజపురం, గుంపేన గ్రామ పరిధిలోని రైతులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాగునీటి పంపిణీ, పంటల సాగు విధానాలపై రైతులతో చర్చించి, చివరి ఆయకట్టు వరకు ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలకుంట కాంగ్రెస్ ఎంపీటీసీ అభ్యర్థిగా కోన రోశయ్య సిద్ధం

ప్రజాదివాస్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామానికి చెందిన యువ నాయకుడు కోన రోశయ్య రాబోయే ఎం.పీ.టీ.సీ ఎన్నికల బరిలో నిలబడడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఎన్నికల నోటిఫికేషన్ కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు, కాంగ్రెస్ పార్టీ తరపున తిరుమలకుంట ఎంపీటీసీ స్థానానికి పోటీ చేయబోతున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రత్యర్థిగా అపోజిషన్ తరపున ఎంతటి బలమైన అభ్యర్థి బరిలో నిలిచినా సరే, కాంగ్రెస్ జెండా పట్టుకుని ప్రజా క్షేత్రంలో తానే నిలిచి విజయం సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**తండ్రి కాలం నాటి రాజకీయ వారసత్వం**

కోన రోశయ్య తన కుటుంబ నేపథ్యం, రాజకీయ ప్రస్థానం గురించి ప్రస్తావిస్తూ, తమ కుటుంబానికి పార్టీతో ఉన్న దశాబ్దాల అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. తమ తండ్రి కోన సూరిబాబు, తల్లి అనసూయ కాలం నాటి నుండి తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీలోనే నమ్మకంగా కొనసాగుతోందని చెప్పారు. తనకు ఊహ తెలిసినప్పటి నుండి కాంగ్రెస్ జెండానే మోస్తున్నానని, పార్టీ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా తాము ఎన్నడూ జెండా విడువకుండా కొండంత అండగా నిలబడ్డామని వివరించారు. గతంలో తమ కుటుంబం పార్టీ నుంచి ఎలాంటి పదవులను ఆశించకుండా నిస్వార్థంగా సేవ చేసిందని, కానీ ఇప్పుడు మాత్రం ప్రజా సేవ చేయాలనే బలమైన సంకల్పంతో పాటు నియోజకవర్గ నాయకత్వం ప్రోత్సాహంతో రాబోయే ఎంపీటీసీ ఎన్నికల బరిలో నిలుస్తున్నానని స్పష్టం చేశారు.

**దివంగత సీనియర్ల ఆశయాల సాధనే మార్గం**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎనలేని సేవలు అందించి, ప్రస్తుతం మన మధ్య లేని దివంగత సీనియర్ నాయకులు బొడ్డు నాగ భూషణం, వాగ్గేలా వెంకటేశ్వరరావు ఆశయాల స్ఫూర్తితో తాను ముందుకు సాగుతున్నట్లు రోశయ్య తెలిపారు. వారు బ్రతికున్న కాలంలో వారితో కలిసి నడిచిన జ్ఞాపకాలను, పార్టీ కోసం వారు పడిన కష్టాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. వారి అడుగుజాడల్లో నడుస్తూనే నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రస్తుత తరుణంలో జుజ్జూరు దుర్గారావు వంటి సీనియర్ నేతల మార్గదర్శకత్వంలో కలిసికట్టుగా పనిచేస్తున్నామని, సాధారణ కార్యకర్తకు ఏ చిన్న కష్టం వచ్చినా పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందనే భరోసాను కల్పిస్తున్నామని చెప్పారు.

**ప్రజా సమస్యపై నిరంతర పోరాటం - స్థానికుడిగా ఎల్లప్పుడూ అందుబాటులో**

గ్రామంలో స్థానికుడిగా ఉంటూ, ఇక్కడి ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా కోన రోశయ్యకు మంచి గుర్తింపు ఉంది. గ్రామంలో మంచినీటి సమస్య, రహదారుల అవస్థలు లేదా పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చేయడంలో ఆయన ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతున్నారు. పార్టీ పదవుల్లో లేకపోయినా నిత్యం ప్రజల మధ్యే ఉంటూ, వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో చొరవ చూపుతున్నారని స్థానిక ప్రజలు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో తిరుమలకుంట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని రోశయ్య పేర్కొన్నారు.

**ఎన్నికల గెలుపులో కోనా రోశయ్య కీలక పాత్ర**

గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జారే ఆదినారాయణ విజయం కోసం తిరుమలకుంట గ్రామంలో రాత్రింబవళ్లు కష్టపడి



ప్రచారం నిర్వహించానని రోశయ్య తెలిపారు. అలాగే మొన్నటి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థి కోర్సా రాజేష్ గెలుపు కోసం వ్యూహాత్మకంగా వ్యవహరించి కీలక పాత్ర పోషించానని వివరించారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సహకారంతో, సీనియర్ నాయకులు జుజ్జూరు దుర్గారావు నాయకత్వంలో నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ముందుకు సాగుతామన్నారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి సభకు, ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగే పోరాటాలకు, ఇతర కార్యక్రమాలకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేయడంలో తాము ఎప్పుడూ ముందుంటామని ఆయన పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సే పరమావధిగా, తిరుమలకుంట ఎంపీటీసీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీకి సిద్ధమైన తనను గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు ఆశీర్వదించి విజయతీరాలకు చేర్చాలని కోన రోశయ్య అభ్యర్థించారు.

# రూ.3.17 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ శ్రీకారం



ప్రజాదివాస్
సీతాఫల్ మండి పరిసర కాలనీలలోని అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత ఉన్నప్పటికీ సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులు కుంటు పడకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ తెలిపారు. సీతాఫలమండీ డివిజన్ లో సుమారు రూ. 3.17 కోట్ల ఖర్చుతో వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ శ్రీకారం చుట్టారు. శుక్రవారం సీతాఫలమండీ లో జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయాన్ని నిర్మించడంలో ప్రత్యేక కృషి తోనే సాధ్యమైందని, ఈ వార్డు కార్యాలయం నిర్మాణంతో ప్రజలకు వివిధ సేవలను అందుబాటులో ఉండే విధంగా నిర్మించడం జరిగిందని ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ తెలిపారు. అలాగే మధురానగర్ కాలనీలో అభివృద్ధి పనులన్నీ తమ హయాంలో ప్రారంభించి చేపట్టమని తెలిపారు. రూ. 175 లక్షల ఖర్చుతో నామాలగుండు వార్డు కార్యాలయంలో అన్నిరకాల అదనపు సదుపాయాల కల్పన పనులు, రూ.125 లక్షల ఖర్చుతో మధురానగర్ కాలనీ రోడ్ల నిర్మాణం పనులు, రూ. 17 లక్షల ఖర్చుతో ఏకే ఫంక్షన్ హాల్ వద్ద రోడ్డు పునర్నిర్మాణం పనులను ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, బీఆర్ఎస్ యువ నాయకులు కిశోర్ కుమార్, రామేశ్వర గౌడ్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పరిష్కారం దొరకని భూదాన్ ల్యాండ్ సమస్య

ప్రజాదివాస్
దశాబ్దాలుగా పరిష్కారం దొరకని భూదాన్ ల్యాండ్ సమస్యకు సహాయం చేసి 800 మంది లబ్ధిదారులకు న్యాయం చేయాలని బాధితులు పీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని కలిసి అభ్యర్థించారు. మూసాపేట ఆంజనేయ నగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చిన బాధితులు,





పలువురు స్థానిక రాజకీయ నాయకులు ఐడిపియల్ ఉద్యోగుల అండతో సుమారు 17 ఎకరాల భూదాన్ భూమిని కబ్జా చేసి హక్కుదారులను బెదిరిస్తున్నారని, హైకోర్టు క్లియర్ డైరేషన్స్ ఉన్నప్పటికీ అధికారులు కూడా ఒత్తిళ్లకు లొంగి సమస్యపై దృష్టి పెట్టడం లేదని వాపోయారు.మీరు కల్పించుకొని న్యాయం చేయాలి రమేష్ కి విజ్ఞప్తి చేసి, వినతిపత్రం అందచేశారు. బాధితుల సమస్య పూర్వాపరాలు తెలుసుకున్న బండి రమేష్ , వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య తక్షణం పరిష్కరించేందుకు చొరవచూపాలని కోరారు.ఈ విషయంలో సంబంధిత అధికారులు ఎలాంటి అక్రమాలకు, ఒత్తిడులకు లొంగినా పై అధికారులకు పిర్యాదు చేస్తానని, బాధితులకు న్యాయం జరిగేదాకా వారి పక్షాన నిలబడతానని బండి రమేష్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరావు,ఖలీమ్ ఖాన్,ఫాల్గుణ రావు, చందర్రావు,వాసు, నారాయణ,ఆంజనేయులు,రఘువీర్,మల్లికార్జున్,వాణి, కనకమ్మ వజ్రం , భూదాన్ ల్యాండ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ నరేష్ కుమారుడు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టీజేఏ అధ్యక్షుడు శానూర్ బాబా



ప్రజాదివాస్
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల నవ తెలంగాణ రిపోర్టర్ పుల్లే నరేష్ యాదవ్ కుమారుడు జస్వంత్ యాదవ్ మొదటి జన్మదిన వేడుకలకు తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు మహమ్మద్ షానూర్ బాబా హాజరై కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు సుర్వంగ శ్రీనివాస్, చందు, విక్రం, రమేష్, స్వామి, నాగరాజు, పరశురాములు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.
16

# గజ్వేల్ నియోజకవర్గ బీజేపీ నూతన అధ్యక్షుడు కుడిక్యాల రాములుకు జగదేవపూర్ మండల నాయకుల సన్మానం

ప్రజాదివాస్
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఘన స్వాగతం లభిస్తోంది.బీజేపీ నియోజకవర్గ నూతన అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన కుడిక్యాల రాములు, ఉపాధ్యక్షులు గుర్రం శ్రీధర్, కార్యవర్గ సభ్యులు



మంజే నర్సమ్మలను జగదేవపూర్ మండల నాయకులు సన్మానించారు.ఈ సందర్భంగా కందుల బాలరాజు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ బీజేపీ నూతన కార్యవర్గానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.సమర్థులైన నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గంలో బీజేపీ మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నామన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఈ నూతన కార్యవర్గం ముందుంటుందని నమ్ముతున్నామన్నారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులు తమ అనుభవంతో పార్టీని క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని, రాబోయే రోజుల్లో ప్రజాపక్షాన నిలిచి పోరాటాలు చేయాలని ఆకాంక్షించారు.

# కొండపోచమ్మ జలాశయం వద్ద బి ఆర్ ఎస్ నాయకుల ధర్నా చేపట్టారు

**- గజ్వేల్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి గారి ఆధ్వర్యంలో మహాధర్నా**



ప్రజాదివాస్
కాలేశ్వరంలో గోదావరి జలాలు పుష్కలంగా ఉన్న రైతులకు సాగునీరు అందక అష్ట కష్టాలు పడుతున్నారు వెంటనే గోదావరి నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కొండపోచమ్మ జలాశయం వద్ద బి అర్ ఎస్ నాయకులు నిరసన చేపట్టారు గజ్వేల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కన్నేపల్లి పంప్ హౌస్ నుండి నీటిని మల్లన్న సాగర్ రంగనాయక సాగర్ కొండపోచమ్మ సాగర్ లాంటి జలాశయాలలోకి నీళ్లు నింపి జలాశయం కింద ఉన్న కాలువలకు నీళ్లు వదులాలని మహా ధర్నా నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగాన్ని కాంగ్రెస్ అసమర్ధ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు.

# గజ్వేల్ కూరగాయల మార్కెట్ కార్మికుల బీఎంఎస్ నూతన కమిటీ ఎన్నిక




ప్రజాదివాస్
గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో పనిచేస్తున్న కార్మికులు బీఎంఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మరాఠీ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మరాటి కృష్ణమూర్తి మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) నిరంతరం పోరాటం చేస్తుందని, కార్మికుల సంక్షేమమే సంస్థ ప్రధాన లక్ష్యమని అన్నారు. కార్మికులకు ఎలాంటి సమస్యలు వచ్చినా బీఎంఎస్ అండగా ఉంటూ, వారి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.నూతన కమిటీలో అధ్యక్షురాలిగా లక్ష్మి, ఉపాధ్యక్షులుగా రాంపల్లి యాదగిరి, లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా దయ్యాల భాగ్య, ప్రచార కార్యదర్శిగా కొమ్ము సుగుణ, కోశాధికారిగా మంజుల ఎన్నికయ్యారు.ఈసీ సభ్యులుగా కనకమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, బాలనరసమ్మ, వసంత, వినోద, కనకమ్మ, నాగరాజు, భాస్కర్, కనకయ్య ఎన్నికయ్యారు.నూతన కమిటీ సభ్యులను మరాటి కృష్ణమూర్తి అభినందిస్తూ, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పనిచేసి బీఎంఎస్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# బీఎంఎస్ లో చేరిన పొట్టోల్ల దాసు


**-సీఐటీయూ కార్మిక సంఘానికి రాజీనామా చేసి బీఎంఎస్‌లో చేరిక**

ప్రజాదివాస్
యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నుండి ( సీఐటీయూ )కార్మిక సంఘంలో పనిచేస్తున్న పొట్టోళ్ల దాస్ ఆ సంఘానికి రాజీనామా చేసి, బీఎంఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మరాఠీ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్)లో చేరారు.ఈ సందర్భంగా మరాటి కృష్ణమూర్తి మాట్లాడుతూ, కార్మికుల హక్కుల



పరిరక్షణకు బీఎంఎస్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. బీఎంఎస్ సిద్ధాంతాలు, కార్మిక సంక్షేమ కార్యక్రమాలపై విశ్వాసంతోనే అనేక మంది కార్మికులు సంఘంలో చేరుతున్నారని అన్నారు.పొట్టోళ్ల దాస్ మాట్లాడుతూ, కార్మికుల సమస్యలపై సమర్థవంతంగా పోరాడుతున్న బీఎంఎస్ సేవా కార్యక్రమాలు తనను ఆకట్టుకున్నాయని, అందుకే బీఎంఎస్‌లో చేరినట్లు తెలిపారు.ఈ సందర్భంగా బీఎంఎస్ నాయకులు, కార్మికులు పాల్గొని పొట్టోళ్ల దాస్‌కు స్వాగతం పలికారు.

# ప్రభాస్ 'ఫౌజీ' అప్‌డేట్ వచ్చేసింది.. విడుదల ఎప్పుడంటే!




ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'ఫౌజీ' ఈ సినిమా కోసం ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా టీమ్ వారికి అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. ఈ చిత్ర విడుదల తేదీ ప్రకటించింది. డిసెంబర్ 3న 'ఫౌజీ' విడుదల కానున్నట్లు తెలుపుతూ ఓ కొత్త పోస్టర్ పంచుకుంది.'అజ్ఞాతపర్వం ముగిసింది.. ఇక తిరుగుబాటు మొదలైంది..' అంటూ పంచుకున్న ఆ పోస్టర్‌లో '1932 నుంచి మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నాడు' అని రాసి ఉన్న స్టాంప్ ఆకట్టుకుంటోంది. ఇందులో ప్రభాస్ మునుపెన్నడూ చూడని లుక్‌లో కన్పించాడు. యుద్ధంలో ఒంటి నిండా రక్తంతో, తుపాకీపై చేయి పెట్టి కూర్చొని ఉన్న పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉంది. ప్రభాస్‌కు జోడీగా ఇమాన్వి నటిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.ప్రస్తుతం దీని షూటింగ్ చివరి దశలో ఉంది. 75 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రంలో మరో మూడు యాక్షన్ ఘట్టాలతో పాటు కొన్ని కీలక సన్నివేశాలు తెరకెక్కించాల్సి ఉంది. ఇక ఈ సినిమా నుంచి త్వరలోనే ఓ లిరికల్ సాంగ్‌ను కూడా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. 'సీతారామం' తర్వాత ఫౌజీ కథను రాయడానికే సుమారు ఏడాదికి పైగా సమయం పట్టిందని గతంలో హను రాఘవపూడి తెలిపారు. ప్రేక్షకులు తప్పకుండా సర్‌ప్రైజ్ ఫీలవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# పదేళ్ల తర్వాత నా బెస్ట్ సినిమాల్లో ఇది టాప్‌లో ఉంటుంది: హీరో కిరణ్




హీరో కిరణ్ అబ్బవరం, నటి శ్రీ గౌరీ ప్రియ జంటగా దర్శకుడు సాయి రాజేశ్ నిర్మించిన చిత్రం 'చెన్నై లవ్‌స్టోరీ'. రవి నంబూరి దర్శకుడు. ఈ సినిమాను జులై 24న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ఇటీవల ప్రకటించింది. విడుదలను పురస్కరించుకుని చిత్రబృందం ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా కిరణ్, శ్రీ గౌరీ ప్రియ సినిమా గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ కథను గట్టిగా నమ్మానని, పెళ్లైన ప్రతి ఒక్కరికీ ఈ సినిమా కనెక్ట్ అవుతుందని కిరణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. " సినిమా కథ విన్నప్పుడు ఇన్ని రోజులు డేట్స్ ఫిక్స్ చేసుకోవాలి అని నేను ఎప్పుడూ అనుకోలేదు. నేను వేరే సినిమాలు చేస్తున్నప్పటికీ, నా మొదటి ప్రాధాన్యం ఎప్పుడూ 'చెన్నై లవ్ స్టోరీ'కే ఉంది. సినిమాలో నాకు బాగా నచ్చిన విషయం ఏంటంటే.. హీరో ఎప్పుడూ అమ్మాయిని 'మీరు, అండీ' అని ఎంతో మర్యాదగా పిలుస్తాడు. ప్రేమలో ఉన్నప్పుడు కూడా పొరపాటున 'నువ్వు' అని అనడు. సెకండాఫ్‌లో వచ్చే సన్నివేశాలు చూసి పెళ్లైన ప్రతి ఒక్కరూ రిలేట్ అవుతారు. ఈ చిత్రంలో సంభాషణలు చాలా ఆకర్షణీయంగా ఉంటాయి. మాస్ సినిమాలు తీసిన నేను ఈ క్లాస్ లవ్ స్టోరీ చేయడం ఛాలెంజింగ్‌గా అనిపించింది. మొదట్లో అంత ధైర్యం లేదు, కానీ టీమ్ నాకు ఎంతో సపోర్ట్ చేసింది. నా సినీ ప్రయాణం చాలా ఎమోషనల్. నేను ఈ స్థానంలో ఉన్నందుకు చాలా సంతోషంగా ఉంది. థియేటర్లలో ఈ సినిమా చూశాక కచ్చితంగా ఒక 5 సన్నివేశాలను మీరు మళ్లీ మళ్లీ గుర్తుచేసుకుంటారు. పదేళ్ల తర్వాత చూసుకున్నా నా బెస్ట్ సినిమాల్లో ఇది టాప్‌లో ఉంటుంది. మా సినిమా విడుదలకు ఒక రోజు ముందే విజయ్ 'జన నాయగన్' కూడా వస్తోంది. సీఎం విజయ్‌కి ఆల్ ది బెస్ట్. ఆయన ఆఖరి సినిమా కావడంతో అందరూ అటే మొగ్గు చూపుతారు. మా సినిమా డేట్ వేరే రోజు వస్తే బాగుండేదనిపించింది, కానీ ఏం చేయలేము. కథ నచ్చితే ప్రేక్షకులు తప్పకుండా చూస్తారు" అని కిరణ్ అన్నారు. "ఒక ప్రేమకథ అంటే ఇద్దరి మీదా నడవాలి. అబ్బాయికి ఎంత ప్రాధాన్యం ఉందో, అమ్మాయికి కూడా అంతే ఉండాలి. వాళ్లిద్దరి మధ్య ప్రేమ ఎలా చిగురించింది అనేదే ఈ సినిమా కథ. ఇందులో నాది చాలా భిన్నమైన పాత్ర. ఇది ఒక స్వచ్ఛమైన ప్రేమకథ. అసలు ఎలా ప్రేమించాలి? ప్రేమ ఎంత స్వచ్ఛమైనది? అనే విషయాలను ఈ రోజుల్లో మనం మర్చిపోతున్నాం. నా క్యారెక్టర్ వాటన్నింటినీ ప్రేక్షకులకు మళ్లీ గుర్తుచేస్తుంది" అని హీరోయిన్ శ్రీ గౌరీ ప్రియ చెప్పారు.

# ఈఠ వాయిదా?



"తుపాను నాట్యం చేయడం చూడాలనుకుంటే.. 'ఈఠ'ని చూడాల్సిందే" అంటూ ఇటీవలే తన రాబోయే చిత్రాన్ని ప్రకటించింది బాలీవుడ్ కథానాయిక శ్రద్ధా కపూర్. ఆమె ప్రధాన పాత్రలో 'ఛావా' ఫేమ్ దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కిస్తున్న చిత్రమే 'ఈఠ'. దీన్ని ఆగస్టు 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ఇప్పటికే వెల్లడించింది చిత్రబృందం. కానీ ఇప్పుడీ సినిమా రాక కోసం సినీప్రియులు మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే. తాజాగా కొన్ని కారణాలతో ఈ చిత్ర విడుదలను వాయిదా వేయాలని నిర్ణయించుకుందట చిత్రబృందం. త్వరలో ఈ విషయంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మహారాష్ట్రకి చెందిన ప్రముఖ జానపద కళాకారిణి విఠాబాయి జీవితం ఆధారంగా దీన్ని తీర్చిదిద్దుతున్నారు.

# సినిమా ఖరారైనట్టేనా



చాలా రోజులుగా అల్లు అర్జున్ - బసిల్ జోసెఫ్ కలయికలో సినిమా ప్రచారంలో ఉంది. ఈ ఇద్దరూ కలిసి సినిమా చేస్తున్నారనే సంగతి 'పుష్ప 2' విడుదలైన దగ్గర్నుంచీ వినిపిస్తోంది. మధ్యలో ఒక దఫా కథాచర్చలు కూడా జరిగాయి. కానీ ఆ వెంటనే అల్లు అర్జున్... అట్లీ దర్శకత్వంలో 'రాకా' కోసం రంగంలోకి దిగారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలోనూ మరో సినిమాకి పచ్చజెండా ఊపారు. దాంతో మలయాళ దర్శకుడు బసిల్ జోసెఫ్‌తో అల్లు అర్జున్ సినిమా ఉంటుందో లేదో అనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే ఇప్పుడు మళ్లీ ఆ కలయికపై చర్చ ఊపందుకుంది. అందుకు కారణం దర్శకుడు బసిల్ జోసెఫ్ ఇన్‌స్టాలో పంచుకున్న ఓ పోస్ట్. అది చూసినప్పట్నుంచి ఈ కలయికలో సినిమా ఖరారైనట్టే అని, త్వరలోనే అందుకు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలూ ఉన్నాయని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఐకాన్ అని రాసి ఉన్న టోపీతోపాటు, అల్లు అర్జున్ సినిమాలోని రింగ... రింగ పాటని ఆ పోస్ట్‌లో పంచుకున్నారు బసిల్ జోసెఫ్. ఆ పోస్ట్‌ని పంచుకున్న వెంటనే ఆయనకు అభినందనలు వెల్లువెత్తాయి. అల్లు అర్జున్ ఐకాన్‌స్టార్‌గా ప్రాచుర్యం పొందిన సంగతి తెలిసిందే. ఆయనతో సినిమా ఖరారు కావడంతోనే దర్శకుడు బసిల్ జోసెఫ్ ఈ పోస్ట్‌ని పంచుకున్నారనేది పరిశ్రమ వర్గాల నమ్మకం. బసిల్ నటుడిగా రాణించడంతోపాటు... మలయాళంలో విజయవంతమైన చిత్రాలకు దర్శకత్వం వహించి ప్రతిభని చాటారు. అందులో 'మిన్నల్ మురళి' సినిమా పాన్ ఇండియా స్థాయిలో ఆదరణ పొందింది. దాంతో అల్లు అర్జున్ - బసిల్ కలయికలో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# నా బంగారు తల్లి.. మూడేళ్లుగా నా వెన్నంటే ఉంది: అఖిల్



మూడేళ్లుగా ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నానని.. తన భార్య జైనబ్ వెన్నంటే ఉండి ధైర్యాన్నిచ్చిందన్నారు నటుడు అఖిల్. ఆయన ప్రధానపాత్రలో నటించిన 'లెనిన్' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గుంటూరులో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రబృందానికి కృతజ్ఞతలు చెప్పిన అఖిల్ . తన కుటుంబం గురించి మాట్లాడారు."నేను జైనబ్‌ను ఇంట్లో బంగారు తల్లి అని పిలుస్తాను. మూడేళ్లుగా నేను బాధలో ఉన్నప్పుడు నా పక్కనే ఉంటూ నన్ను ఎంతో సపోర్ట్ చేసింది. నాకు గైడ్‌లా ఉంటూ ధైర్యాన్నిచ్చింది. ఇక, లెనిన్ విడుదలైన అనంతరం జరిగిన ఈవెంట్‌లో నేను నాన్నను హగ్ చేసుకున్నాను. అందులోనే నేను పదేళ్లుగా దాచుకున్న ఎమోషన్స్ అన్నీ బయటకు వచ్చాయి. ఇన్నేళ్లలో నాన్న (Nagarjuna) నన్ను ఒక్కసారి కూడా తిట్టలేదు. నిరుత్సాహపర్చలేదు. నాకు (Akhil Akkineni) సర్వస్వం ఆయనే. ఒక స్నేహితుడిలా ఈ జర్నీలో తోడుగా ఉన్నాడు. 'లెనిన్'ను తన భుజాలపై మోశాడు. అక్కినేని అభిమానులకు మంచి సినిమాను అందించాలనే తపనతో వర్క్ చేశాడు" అని అఖిల్ చెప్పారు.ఇక అభిమానుల గురించి మాట్లాడుతూ.. "ఎన్నో జన్మల పుణ్యం చేస్తే ఇలాంటి అభిమానులు దొరుకుతారు. ఫ్యాన్స్ కోసం అయినా హిట్ కొట్టాలని మా ఆవిడతో ఎప్పుడూ చెప్పేవాడిని. నన్ను నమ్మిన ప్రేక్షక దేవుళ్లందరికీ ఒక్కటే మాట చెబుతున్నాను. నేనేం కాలర్ ఎగరేయను.. విజయం సాధించాం అని గర్వపడను. ఇప్పటి నుంచి నా కొత్త ప్రయాణం మొదలవుతోంది. నేను చేయాలనుకుంటున్న యుద్ధాన్ని ప్రశాంతంగా చేస్తాను" అని అన్నారు.

# నన్ను ఫొటోలు తీయకండి: ఫొటోగ్రాఫర్లపై మౌనీరాయ్ పోస్ట్



బాలీవుడ్ నటి మౌనీరాయ్ ఇటీవల ముంబయిలో ఫొటోగ్రాఫర్లపై అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. రెస్టారెంట్ నుంచి బయటకు వచ్చి కారు ఎక్కిన తర్వాత కూడా ఆమెను కారు అద్దంలో నుంచి కెమెరామెన్‌లు క్లిక్ చేశారు. దీంతో మౌనీరాయ్ వాళ్లను వారించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు విమర్శలు కురిపించారు. దీనిపై తాజాగా ఆమె వివరణ ఇస్తూ పోస్ట్ పెట్టారు."నాకు ఫొటోగ్రాఫర్లంటే చాలా గౌరవం ఉంది. కానీ, దయచేసి నన్ను ఫొటోలు తీయకండి. నేను చాలా రోజుల నుంచి మిమ్మల్ని పిలవడం లేదు. ఇకపై కూడా పిలవను. నాకోసం ఎప్పుడూ రాకండి. మీపై గౌరవంతోనే ఈ మాటలు చెబుతున్నా" అని నటి పేర్కొన్నారు. అయితే, కొద్దిసేపటికే ఆమె ఈ పోస్ట్‌ను డిలీట్ చేసినప్పటికీ.. ఆ స్క్రీన్‌షాట్‌లు వైరల్ అయ్యాయి. కొందరు ఆమెను ట్రోల్ చేస్తుండగా.. సెలబ్రిటీలకు కూడా వ్యక్తిగత గోప్యత ఉంటుందని మరికొందరు నెటిజన్లు నటికి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం మౌనీ రాయ్ 'విశ్వంభర'లో ఓ ప్రత్యేకపాటతో అలరించనున్నారు. ఇందులో చిరు సరసన స్పెషల్ సాంగ్ చేశారు. దీంతో పాటు భండార్కర్ దర్శకత్వంలో రాబోతున్న 'ది వైవ్స్' చిత్రంలో నటిస్తున్నారు.